విశాలాంధ్ర

	ఏజంటుద్వారా/పోస్టుద్వారా	
నెలకు	రు. 4–70	రు. 6–00
3 నెలలకు	14–00	15–00
6 నెలలకు	28–20	30–00
సంవత్సరమునకు	56–40	60–00

దినపత్రిక 15 పైసలు
ఆదివారంనంచిక 20 పైసలు
చందా వివరాలు

VISALAANDHRA Phone No. 75301

ఉ ద య ం

★ ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

సంపుటి 22 సంచిక 130

విజయవాడ 25–7–72 మంగళవారం

6 పేజీలు 15 పై.

అనంతపురం జిల్లాగ్రామంలో
పోలీసు కాల్పులు

హైదరాబాద్, జులై 24

అనంతపురంజిల్లా బత్తిలిగ్రామంలో గతశనివారం పుష్పణకు తలపడిన జనాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరిపారు.

కరీంనగర్ తాలూకా

కమ్యూనిస్టునాయకులు శ్రీ రాజయ్య దారుణహత్య

కాంగ్రెస్ గూండాలచే

హైద్రాబాద్, జులై 24

కరీంనగర్ తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ రంగు రాజయ్యను కాంగ్రెస్ గూండాలు వెంకెర్ల గ్రామంలో దారుణంగా హత్యచేశారు.

ఇక్కడి రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం వెంకెర్లలోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంపై దాడి జరిపి శ్రీ రంగు రాజయ్యను హత్య చేసినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్‌గూండాలు చినవాగేంద్రం, కొల్లా కొమిరెల్లి, గంగుల భూమయ్య ఈ హత్యకు ఒడిగట్టినట్లు చెప్పబడుతోంది.

మురికివాడల నిర్మూలన పథకాల నిధులను వినియోగించుకోలేని రాష్ట్రప్రభుత్వ అసమర్థత

శాసనసభలో పలువురి నిశిత విమర్శ : ప్రత్యేకబోర్డు ఏర్పాటుకు నిర్ణయం

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, జులై 24

ఏ పని పూర్తికావాలన్నా అది లభ్యమయ్యే నిధులపై ఆధారపడి వుంటుందని సమాధానం చెప్పే అలవాటుగల మన రాష్ట్రప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందజేసిన నిధులను కూడా పూర్తిగా వినియోగించుకోలేని అసమర్థురాలని నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యక్తమైంది.

మురికివాడల నిర్మూలన పథకాల క్రింద 1971–72లో కేంద్రం రు. 25.15 లక్షలు మంజూరుచేయగా రాష్ట్రప్రభుత్వం రు.17.70 లక్షలు మాత్రమే వినియోగించుకున్నదని, మిగతా డబ్బు మురికిపోయిందని మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ శ్రీయుతులు మందపాటి నాగిరెడ్డి, వేములవల్లి శ్రీకృష్ణలు సమాధాన మిచ్చారు.

ప్రభుత్వ వైఫల్యాలను చాలామంది సభ్యులు విమర్శించగా, ఈ పథకం క్రింద చెల్లించాల్సిన 1/4 వంతు డబ్బును మున్సిపాలిటీలు చెల్లించి ఆ డబ్బును వినియోగించుకోవడానికి ముందుకు రాలేక పోయాయని మంత్రి అన్నారు.

సికింద్రాబాదులోని బోయగూడలో మురుగునీరాణ పథకానికి హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ ఒకటిమాత్రమే తనవంతు వాటా చెల్లించి రు. 17.70 లక్షలు వినియోగించిందని మంత్రి అన్నారు.

హైదరాబాదు, సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం, ఏలూరు, తెనాలి, చీరాల, నెల్లూరు, మచిలీపట్నం, ఆదోని, కర్నూలు, బోధన్, నిజామాబాదు, కరీంనగర్ పట్టణాల్లోని మురికివాడలలో నివసించేవారికి ఇండ్లు నిర్మించి యిచ్చే ప్రతిపాదనవుందని శ్రీశ్రీకృష్ణఅడిగినసమరోప్రశ్నకు మంత్రి సమాధాన మిచ్చారు.

ఈ పథకం క్రింద మొత్తం 22,608 ఇళ్ళు నిర్మించే ప్రతిపాదన వుందని ఆయన అన్నారు.

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 1/4 వంతు వాటా చెల్లించాలని ఒత్తిడి తేకూడదని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ నాగిరెడ్డి, శ్రీఅక్కినేనిభాస్కరరావు అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.

ఇళ్ళనిర్మించడానికిస్థలాలు లభించనందువల్ల మున్సిపాలిటీలు ముందుకు రాలేకపోతున్నాయని కేంద్ర నిధులు మురిగిపోవడానికి కారణంగా మంత్రి చెప్పుకున్నారు. మురికి వాడలలో నివసించేవారు వానిని ఖాళీ చేయడానికి సిద్ధ పడటం లేదని ఆయన అన్నారు

ఇళ్ళ నిర్మాణానికి తెనాలి మున్సిపాలిటీకి స్థలం లభించినప్పటికి నిర్మాణాలను ప్రారంభించలేదని శ్రీమతి ఇందిర,

(మిగతా 2 వ పేజీలో)



యాచక వృత్తి నిషేధానికి బిల్లు

హైద్రాబాద్, జులై 24

యాచకవృత్తిని నిషేధిస్తూ ఒక బిల్లును ప్రవేశపెట్టే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని హోంమంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు. యాచకవృత్తిని నిషేధిస్తూ హరియానా ప్రభుత్వం చేసిన శాసనం మాదిరిగా బిల్లు వుంటుందని ఆయన అన్నారు.

జంటనగరాలలో యాచక వృత్తిపై యిప్పటికే నిషేధం వుందని కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియజేశారు.

బిక్షుకుల గృహాలను నిర్మించిన వెంటనే యాచకవృత్తి నివారణ చట్టం నిబంధనలను యితర ప్రాంతాలకు విస్తరింపచేయడం జరుగుతుందని అన్నారు. చట్టాన్ని విస్తరింప చేయటానికి ముందు బిక్షుకుల గృహాలను నిర్మించటం అవసరమని చెప్పారు.

స్వతంత్ర ఈజిప్ట్ 20 వ వార్షికోత్సవం

కైరో, జులై 23

ఈజిప్టులో రాచరిక పాలన కూలిపోయిన 20 వ వార్షికోత్సవం సందర్భంగా నేడు యిక్కడ ఉత్సవాలు జరిగాయి.

సైనిక విమానాలు, పదాతి దళం ఉత్సవాల్లో పాల్గొన్నాయి. ఉత్సవాలను అధ్యక్షుడు సాదత్ తిలకించారు.

నాజర్ సమాధిపై యుద్ధ మంత్రి జనరల్ మొహమ్మద్ సదెక్ పుష్పగుచ్ఛాలు వుంచారు.

ద్రవ్యోల్బణ పరిస్థితులు

చండీఘర్, జులై 23

వ్యక్తుల కొనుగోలు శక్తిలో విపరీతమైన తారతమ్యాలున్నందువల్లనే ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడ్డాయని సెంట్రల్ బ్యాంక్ అఫ్ ఇండియా గవర్నర్ శ్రీ బి. ఎన్. ఆదార్కర్ నేడిక్కడ విలేకరులతో అన్నారు.

వివిధ రకాల వస్తువుల ఉత్పత్తి మధ్య సమన్వయాన్ని సాధించే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకుని పటిష్టమైన అభివృద్ధి విధానాన్ని రూపొందించటంద్వారామాత్రమే ద్రవ్యోల్బణనునిరోధించవచ్చునని ఆయన సూచించారు.

కింగ్‌కోఠీ కొనుగోలుపై వదంతులు

రాష్ట్రప్రభుత్వం స్పష్టమైన ప్రకటనచేయాలని శ్రీతమ్మారెడ్డిప్రకటన

హైద్రాబాద్, జులై 24

పెద్ద మొత్తం చెల్లించి, కింగ్‌కోఠీని కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు వదంతులు వ్యాపిస్తున్నాయని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడొక ప్రకటనలో కోరారు.

ఆ ప్రకటనలో యిలా వుంది:

హౌసింగ్ బోర్డుకోసం, పెద్ద మొత్తం చెల్లించి కింగ్ కోఠీని కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని పుకార్లు వ్యాపిస్తున్నాయి. ఇది వాస్తవం కాదనే అనుకుంటున్నాను. ఒకవేళ వాస్తవమే అయితే, ఇది చాలా తీవ్రమైన విషయం. మన రాష్ట్రంతోసహా అన్ని రాష్ట్రాలు కూడా పట్టణ ప్రాంత ఆస్తులపై గరిష్టపరిమితి చట్టాలు తయారుచేస్తున్నాయి.

ఈ సమస్యపై కొన్ని రాష్ట్రాలుఅప్పుడే చట్టాలను కూడా ఆమోదించాయి. పట్టణ ప్రాంత భాక్షిభూముల బదలాయింపులను నిషేధిస్తూ మన రాష్ట్రంకూడా ఆర్డినెన్స్ పుకారు కోఠీని ప్రభుత్వం కొనడమంటే ఆర్డినెన్సు ప్రయోజనాన్నే దెబ్బతీసినట్లు కాగలదు. అంతేకాక భారతదేశంలో గొప్ప ధనికుడైన కింగ్‌కోఠీ యజమానితో కలసి కుట్రచేసినట్లే కాగలదు.

ప్రభుత్వం గనక అలాంటి చర్యకు పూనుకుంటే ప్రజలు తీవ్రంగా ప్రతిపక్షిస్తారు. ఇలాంటి నీతి దౌర్బల్యమైన, అభివృద్ధి నిరోధకమైన చర్యను ప్రభుత్వం చేపట్టదనే నేను ఆశిస్తున్నాను.

ఈ విషయమై ప్రభుత్వం విస్పష్టమైన ప్రకటన చేయాలి.

రెండవరోజు వరుసగా హానోయ్‌పై బాంబుదాడులు

సైగాన్, జులై 24

అమెరికా జెట్ విమానాలు నేడు రెండవ రోజు వరుసగా హానోయ్ పట్టణ దక్షిణ ప్రాంతంపై బాంబులు కురిపించాయి.

హానోయ్‌పై 1200 మీటర్ల ఎత్తువరకు పొగ క్రమ్మిందని అమెరికా పైలెట్లు తెలిపారు.

ఈ బాంబుదాడులు బ్యాటరీలు తయారుచేసే ఫ్యాక్టరీపై జరిపామని అమెరికా చెప్పుకొంటున్నది. కాని యిందుకార్మికులు నివసించే ప్రాంతాలలోనూ, ఫ్యాక్టరీపైనను జరిగాయని ఉత్తర వియత్నాం ప్రభుత్వం ప్రకటించింది.

ఈ బాంబులతంలో జరిగిన దాడులలో 13 అమెరికా జెట్‌విమానాలను కూల్చివేశామని ఉత్తర వియత్నాం తెలియజేసింది.

రిజర్వుబ్యాంకుకు కేంద్రంచే రు. 70.86 కోట్ల చెల్లింపు

ఆంధ్రప్రదేశ్ చెల్లించవలసిన ఓవర్‌డ్రాఫ్ట్‌లకు గాను

హైదరాబాద్, జులై 24

రాష్ట్రం చెల్లించవలసిన ఓవర్ డ్రాఫ్టులను తీర్చేనిమిత్తం కేంద్ర ప్రభుత్వం రు. 70.86 కోట్ల మొత్తాన్ని రిజర్వ్‌బ్యాంక్ అఫ్‌ఇండియాకు చెల్లించిందని ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ ఎ. భగవంతరావు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

ఈ సందర్భంగా కేంద్రానికి రాష్ట్రం తిరిగి చెల్లించవలసిన అప్పులు, ఏపరతులపై చెల్లించారో అన్న విషయాన్ని ఇంకా నిర్ధారించలేదని మంత్రి తెలిపారు.

అయితే 15 శాతం అప్పులను (రు. 10.63 కోట్లు) మాత్రం వాయిదా పద్ధతిలో 6 మాసాలలో చెల్లించవలసి వుంటుందని, ఆర్థిక మంత్రి చెప్పారు.

కేంద్రానికి చెల్లించవలసిన అప్పు, దాని వడ్డీపై మారిటోరియం సమస్యను 6 వ ఫైనాన్స్ కమిషన్ పరిశీలనకువదలడం జరుగుతుందని తెలిపారు.

భూసంస్కరణల అమలుకు కమిషన్‌లు

జడ్. ఎ. అహమ్మద్ సూచన

మదనపల్లెర్, జులై 24

భూసంస్కరణలను సత్యరమే అమలు పరిచే నిమిత్తం ప్రతిరాష్ట్రంలో ఉన్నతాధికార కమిటీలను ఏర్పాటుచేయాలని భూసంస్కరణల అధ్యయనబృందం అధ్యక్షులు కమ్యూనిస్టు నాయకులు శ్రీ జడ్. ఎ. అహమ్మద్ నేడిక్కడ సూచించారు. భూసంస్కరణల అమలుపై ఈకమిటీలనుఅజమాయిషీ కల్గివుండి మార్గదర్శకత్వం వహించే సంస్థలుగాపనిచేయాలని ఆయన అన్నారు.

ఒరిస్సాలో 5 రోజుల పర్యటన ముగిసిన అనంతరం పత్రికా విలేకరులతో ఆయన మాట్లాడుతూ పైవిధంగా తెలియజేశారు. రాష్ట్రాలలో ప్రస్తుతమున్న రెవిన్యూ పరిపాలనా యంత్రాంగం భూసంస్కరణలపట్ల సాంప్రదాయ వైఖరిని అవలంబిస్తున్నదని, అందుచేత భూసంస్కరణలను అమలు చేయడానికి భౌతికంగాను, మానసికంగాను ఈ యంత్రాంగం పనికిరాదని ఆయన అన్నారు.

ఉన్నతాధికార కమిటీలలో అధికారులు, లెజిస్లేటర్లు, రాజకీయపార్టీల ప్రతినిధులు, రైతులు ఉండాలని అన్నారు.

భూ సంస్కరణల చట్టాలు న్యాయస్థానాల పరిధిలోకి రాకుండా రాజ్యాంగాన్ని సవరించాలని ఆయన సూచించారు. లేకపోయినట్లయితే ప్రగతిశీల భూసంస్కరణల ప్రయోజనాలే దెబ్బతింటాయని చెప్పారు

భూ సంస్కరణల చట్టాలను చేసిన అనంతరం, బడా భూస్వాములు, ఇతర స్వార్థపరవర్గాలు తమ భూములను వర్గీకరించి, భూములను తమ స్వాధీనంలోనే వుంచుకొనేందుకు ప్రయత్నించగలరని, అందుచేత ప్రభుత్వం తగు జాగ్రత్తలుతీసుకొనాలని అన్నారు.

శాంతియుత పద్ధతులద్వారా భూ సంస్కరణలు అమలుచేయవలసివుంటుందని ఆయన అన్నారు లేకపోయినట్లయితే హింసాయుతంగానైనా మార్పురాకతప్పదుఅన్నారు.

సరైన కారణాలపై తమ భూములను ఇదలాయించిన లేదా అమ్మకం చేసిన ప్రజల ప్రయోజనాలను కాపాడేనిమిత్తం రాష్ట్రాలలోట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు

హానోయ్ పిల్లల ఆస్పత్రికి నటి శారద విరాళం

తిరువనంతపురం, జులై 24

ఉత్తర వియత్నాం రాజధాని హానోయ్‌లో బాలబాలికల ఆస్పత్రి నిర్మాణానికి ప్రముఖ సినిమానటి, ఉర్వశి బహుమతి గ్రహీత శ్రీమతి శారద 1001 రూపాయలువిరాళంగా యిచ్చారు.

ఈ విరాళాన్ని అంతర్జాతీయ విద్యార్థి సంఘం, ప్రపంచ యువజన సమాఖ్య వసూలు చేస్తున్నాయి.

తిరువనంతపురంలో యిటీవల జరిగిన అంతర్జాతీయ యువజనసమాఖ్య సదస్సులో శ్రీమతి శారద, ప్రఖ్యాత మళయాళరచయిత, సినిమాదర్శకులు శ్రీ లోఫిర్‌భాసీకి విరాళం అందచేశారు.

హైదరాబాద్ చలో!

సమధికోత్సాహంతో సాగుతున్న జైత్రయాత్ర

రాష్ట్రవ్యాపితంగా శ్రామిక జనతా విప్లవ చైతన్య దీప్తి సంరంభం

విజయవాడ, జులై 24

జూలై 26 న హైద్రాబాద్‌లో జరగనున్న ప్రదర్శనకు అంచనాలకు మించి ప్రజలు బస్సులలో బయల్దేరుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. రాష్ట్ర రాజకీయ చరిత్రలో కొత్తమలుపు సృష్టించనున్న యీ శ్రామిక జన జైత్రయాత్రను విజయవంతం చేసేందుకు కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు, యితర ప్రజాసంఘాలు సమధికోత్సాహంతో సాగుతున్నాయి.

'మహబూబ్ నగర్‌జిల్లా,నాగర్ కర్నూలు తాలూకా కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘాల ఆధ్వర్యాన 26 వ తేదీ ప్రదర్శనలో పాల్గొనడానికి ఒక వంద మంది వస్తున్నారు. వివిధ గ్రామాలలో శ్రీ యం. లింగారెడ్డి నాయకత్వం క్రింద 2000మంతకాలు సేకరించారు.

గుంటూరుజిల్లా నుంచి 16 బస్సులు

గుంటూరు, జులై 24

హైద్రాబాద్ ప్రదర్శనలో పాల్గొనేందుకు ఈరోజు ఉదయం గుంటూరుజిల్లాలోని వివిధ కేంద్రాలనుంచి 16 బస్సులు బయలుదేరాయి. బస్సులను అరుణ పతాకాలతో ధ్వజస్తంభాలతో అలంకరించారు. ప్రదర్శనలు మహోత్సాహంతో నినాదాలిస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యాన బయలుదేరాయి.

గుంటూరుజిల్లా కమ్యూనిస్టుసమితి కార్యాలయం వద్ద వారికి వీడ్కోలు ఇచ్చారు.

సూతక్కినుంచి 1, పెదవడ్ల పూడినుంచి 1, రేపేంద్రపాడునుంచి 1, తెనాలినుంచి 2, చింతలపూడినుంచి 3, చేబ్రోలునుంచి 2, ఉప్పులపాడునుంచి 2, గణపవరంనుంచి 1, నడికుడి నుంచి 1, దాచేపల్లి నుంచి 1, కరాలపాడునుంచి 1 బస్సు బయలుదేరాయి.

ఆదిలాబాద్ నుంచి 6 బస్సులు

ఈ నెల 26 న హైదరాబాదులో జరుగనున్న ప్రదర్శనలో పాల్గొనేందుకు ఆదిలాబాద్, ఉట్నూరు తాలూకాల నుండి 400 మంది వ్యవసాయ కార్మికులు, పేదరైతులు, మహిళలు కమ్యూనిస్టుపార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యాన 6 బస్సులలో బయలుదేరుతున్నారు.

గన్నవరం బ్లాకులో

కృష్ణాజిల్లా కమ్యూనిస్టుసమితి ఆధ్వర్యాన సక్రమ భూసంస్కరణలకోసం, ప్రచారంసాగిస్తున్న దళం, జులై 21 న గన్నవరం బ్లాకులోని 17 గ్రామాలలో విస్తృత ప్రచారం సాగించింది

ఈ దళంలో జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ ఆంజనేయశాస్త్రి, కార్యవర్గ సభ్యులు శ్రీ చలసాని జగన్నాధరావు, బ్లాకు కౌన్సిల్ సభ్యులు శ్రీ కంభం

(మిగతా 2 వ పేజీలో)

జులై 26 : రాష్ట్ర రాజధానిలో జైత్ర యాత్రకు కదలండి!

ప్రజాకమిటీలద్వారా మిగులుభూమి పేదలకుపంపిణీచేయాలి

వగ్గనాలకు తీరని ద్రోహం

కాంగ్రెస్ కార్యవర్గం, ముఖ్యమంత్రులు చేసిన నిర్ణయం భూ సంస్కరణలకు విద్రోహం మినహా మరేమీ కాదు. చివరకు కాంగ్రెస్‌లోని భూస్వామ్యవర్గాలు, రాష్ట్ర ప్రభుత్వాలు వట్టు నెగ్గింది.

కుటుంబంలో ప్రతి మేజర్ సభ్యుడు అదనపు భూమి పొందటం మాత్రమే కాకుండా అతను పొందే వాటాను ప్రత్యేక యూనిట్‌గా పరిగణించి ఐదుతుందని స్పష్టం చేయబడింది. అంటే అతడు భూ గరిష్ట పరిమితి మేరకు ఒక కుటుంబానికి లభించే పూర్తి భూమిని పొందడానికి అర్హుడు.

గోలాలు. స్టడ్ ఫారమ్‌లు, పాడి పరిశ్రమ క్షేత్రాలను గరిష్ట పరిమితి చట్టాల నుండి మినహాయింపు యివ్వాలా వద్దా అనే విషయం రాష్ట్ర ప్రభుత్వాలకు వదలివేయబడింది. రాష్ట్ర ప్రభుత్వాల స్థితిగతులు తెలిసిన వారు అవేం చేస్తాయో తెలుసుకోవటం సులభమే. వీనికి మినహాయింపులు లభిస్తాయి, ఒకసారి వీనికి మినహాయింపులు లభించినచో గోశాలలు, స్టడ్‌ఫారమ్స్, పాడి పరిశ్రమల క్షేత్రాలు కుక్కగొడుగుల్లాగా పుట్టుకొస్తాయి. భూగరిష్ట పరిమితి నుండి తప్పించుకోవడానికి నిగ్గు ఎగ్గు విడిచి తమభార్యలకు విడాకులిచ్చిన భూస్వాములకు లోగడ గోశాలలు, స్టడ్‌ఫారమ్స్, పాడి పరిశ్రమ క్షేత్రాలను సృష్టించడంలో నీతి నియమాలు అడ్డంరావు. ఈ భూస్వామ్య వర్గాల నుండి వచ్చిన చాలా మంది నిరంకుశ అధికారులు వీనిని వాస్తవమైన క్షేత్రాలుగానే పూర్తిగా అంగీకరిస్తారు.

భూగరిష్ట పరిమితి నుండి భూస్వాములు తప్పించుకోవడానికి సహాయపడేందుకు ఉద్దేశించిన అతుకుల బొంతగావున్న బిల్లు ఇది.

వండ్లతోటలు

వండ్లతోటలను మెట్టభూములుగా పరిగణించాలని చేసినవిర్ణయంకూడా దుర్బుద్ధితో కూడినది. మెట్టభూమి గరిష్టపరిమితి 54 ఎకరాల వరకు వున్నదికాబట్టి పెద్ద ఫెడ్డ కొబ్బరి, నిమ్మ, మామిడి, ఆపిల్ (హిమాచల్ ప్రదేశ్)తోటలుగల భూస్వాములకు భూ గరిష్ట పరిమితినుండి దాదాపు మినహాయింపు లభిస్తుంది.

రెండు పంటలు పండే భూమిలో కొన్ని వందల వండ్ల మొక్కలు నాటి వానిని వండ్లతోటలుగా భూస్వాములు మార్చుకోవడానికి యిపుడు అవకాశంవుంది. కొబ్బరి నిమ్మ, బత్తాయిలాంటి తోటల నుండి రెండు పంటలుపండే భూమికన్నాతక్కువ ఆదాయ మేమీరాదు వాస్తవంగా వానిద్వారాయింకా ఎక్కువ లాభం వస్తుంది. అటువంటప్పుడు వీనిని మెట్ట భూములుగా ఎందుకు పరిగణించాలి?

ఈప్రశ్నకుజవాబుచ్చే సమాధానం ఒకటే భూస్వాములకు,కాంగ్రెస్‌కార్యవర్గం ముఖ్యమంత్రుల సమావేశం సహాయపడదలచుకున్నది. అదే వారు చేశారు.

గ్యారంటీ వనర్లు

ఒక వంటకు గ్యారంటీ నీటి వనరులు గల భూమికి 27 ఎకరాల గరిష్ట పరిమితి పెట్టారు. ఇది చాలా ఎక్కువ. చెరువులు, బావుల క్రింద సాగయ్యే భూములపై గరిష్ట పరిమితికి సంబంధించిన చిత్తశుద్ధాధికారం భూస్వామ్య వర్గాల ప్రయోజనాలను కాపాడే రాష్ట్ర ప్రభుత్వాలకు యివ్వబడింది. గ్యారంటీ నీటివనరులుగల భూములన్నా ఈ భూముల గరిష్టపరిమితిని రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువగా నిర్ణయిస్తాయనటంలో సందేహంలేదు.

ధర్మాదాయ సంస్థలు, మఠ సంస్థల క్రిందగల భూములకు కూడా గరిష్టపరిమితి నుండి మినహాయింపు లభిస్తుంది. చాలా సందర్భాల్లో ప్రైవేటు భూకమతాలకుముసుగునే ఈసంస్థలువుంటున్నాయి.భూపరిమితి చట్టాలనుండి భూస్వాములు తప్పించుకోవడానికి ఈ మినహాయింపు మరో లొసుగు.

అమలుతేదీ

తొలత హామీయిచ్చినట్లుగా భూపరిమితి చట్టాలు 1970 సెప్టెంబరునుండి అమలు జరుగవు. 1971 జనవరి 24 నుండి అమలు పరుస్తారు ఘోషరిమితి చట్టాలు చేయబడుతూయని గ్రహించిన భూస్వాములు 1970 సెప్టెంబరు తరువాత పెద్దఎత్తున తమ భూములను మార్చిడి చేశారు.

భూ పరిమితి చట్టాల ప్రయోజనాలను వమ్ముచేసే ఈ ప్రయత్నాలను చెల్లుబడి చేయడానికే ఈ తేదీ మార్పు అనేది నిస్సందేహమైన విషయం.

ఎ.బి.సి.డి. ఉపసంఘం చేసిన ప్రతిపాదనలను కాంగ్రెస్ కార్యవర్గం, ముఖ్యమంత్రుల సమావేశం చేసిన సవరణలు పట్టి అభివృద్ధి నిరోధకమైనవి. ప్రతిపాదనలోవున్న భూపరిమితిచట్టాలను బూటకంగా తయారు చేయడానికి ఉద్దేశింపబడినవి.

ఎన్నో మినహాయింపులు, లొసుగులతో కూడిన అంత ఎక్కువ భూగరిష్ట పరిమితి విధింపువల్ల పంపిణీకి చాలా కొద్ది మిగులు భూమి మాత్రమే లభ్యమౌతుంది.

ముఖ్యమంత్రుల సమావేశం చేసిన మార్పుల్లో కొట్టవచ్చినట్టు కానవచ్చే దేమంటే మెట్ట భూమిపై గరిష్ట పరిమితి 54 ఎకరాలు మాత్రమే వుండదు. ఎడారులు, పర్వత ప్రాంతాలు, తరచుగా కరువుకు గురయ్యే ప్రాంతాలలో గరిష్ట పరిమితి ఎక్కువగా వుండచ్చు. ఈనిబంధనవల్ల మన రాష్ట్రంలోని చాలా ప్రాంతాలను పర్వత ప్రాంతాలుగానో లేక కరువుకు గురయ్యే ప్రాంతాలుగానో మన రాష్ట్రప్రభుత్వం, దాని అధికారులు పేర్కొనడానికి అవకాశం కల్గింది

పరిహారం

స్వాధీనం చేసుకునే మిగులు భూమికి నష్టపరిహారం భూమిస్తు ప్రాతిపదికపైన చెల్లించాలా? లేక కౌలు ప్రాతిపదికపై చెల్లించాలా? అనే విషయం నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వదిలివేయబడింది. భూమి పొందినవారు నష్టపరిహారం చెల్లించ వలసి వుంటుందని ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది. ఈ రెండు నిర్ణయాలు పూర్తిగా అభివృద్ధి నిరోధకమైనవి. ఈనిర్ణయాలవల్ల భూమి పొందేవారిపై దుర్భరమైన భారం పడుతుంది.

పరిస్థితి చాలాతీవ్రంగావుంది. సిగ్గులిగ్గు లేకుండా చేసిన ఇటువంటి విద్రోహానికి వ్యతిరేకంగా ప్రజలను సమీకరించడంలో తమ ప్రయత్నాలను ద్విగుణీకృతం చేయాల్సిన గురుతర బాధ్యత కాంగ్రెస్ వెలుపలా లోపలా గల వామపక్ష ప్రజాతంత్రశక్తులన్నిటిపై వుంది.

శ్రీ నీలం రాజశేఖరరెడ్డి

బ్రిటన్‌లోని మొత్తం రేవు కార్మిక సమ్మె అనివార్యం

ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టానికి నిరసనగా టి.యు.సి. సమ్మెచేసే సూచన

లండన్, జులై 23

బ్రిటీష్ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చట్టాన్ని ఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ బ్రిటన్‌లో మొత్తం రేవులలో సార్వత్రిక సమ్మె అనివార్యం కావచ్చునని కార్మిక నాయకుల ద్వారా తెలియ వచ్చింది.

బ్రిటన్‌లోని కన్సర్వేటివ్ ప్రభుత్వం కొత్తగా నెలకొల్పిన పారిశ్రామిక సంబంధాల కోర్టు అయిదుగురు రేవు కార్మిక నాయకులను అరెస్టు చేయాలంటూ ఉత్తర్వు చేసినప్పటి నుండి కార్మికుల యూనియన్లకు ప్రభుత్వానికి మధ్య ప్రత్యక్ష పోరాటం ప్రారంభమైంది.

బ్రిటన్‌లో 1926 అనంతరం ఇప్పటి వరకు దేశం మొత్తంపై ఈ విధంగా రేవు కార్మిక సమ్మెలు లేవని ఎ.పి. వార్తాసంస్థ రాస్తున్నది.

కార్మికులకు,ప్రభుత్వానికి మధ్య వివాద పరిష్కారానికై డిమాండ్ చేస్తూ రేవు వద్ద పికెటింగ్ జరుపుతున్న కార్మిక నాయకులను ప్రభుత్వం అరెస్టు చేయించింది.

కొత్తగా పెట్టిన కార్మికచట్టం పేరుతో ఈ అరెస్టులు సాగించింది. అరెస్టయినకార్మిక నాయకులను విడుదల చేయాలని కార్మిక వ్యతిరేక చట్టాన్ని ఉపసంహరించాలని కార్మికులు ఆందోళన జరుపుతున్నారు.

సమ్మెలను నిరోధించే ఈ చట్టాన్ని బ్రిటన్‌లోని కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి.

బ్రిటన్‌లో 90 లక్షల పైగా కార్మికులను ప్రాతినిధ్యం వహిస్తున్న టి. యు. సి. నేడొక ప్రకటన చేస్తూ అరెస్టయిన రేవు కార్మిక నాయకులను విడుదల చేయాల్సిందిగాను, కార్మిక వ్యతిరేక చట్టాన్ని ఉపసంహరించాల్సిందని ప్రభుత్వాన్ని కోరతామని తెలిపింది.

ఒకవేళ ప్రభుత్వం ఆ పనిచేయకపోతే రేవు కార్మికులకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా తమ టి.యు.సి. సమ్మెనునిర్వహించగలదని హెచ్చరిస్తామని ప్రకటన తెలిపింది.

బ్రిటన్‌లోని రేవు కార్మికులలో 42 వేల మందిలోను సగానికి సగం మంది నిర్బంధ వరకు పని నిలుపుదల చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను ఆమోదించకపోతే ఈ వారాంతానికల్లా మొత్తం రేవు పని వారు సమ్మెలో చేరతారని రేవు కార్మికనాయకులు తెలిపారు.

పాక్‌లో పత్రికలవారి సమ్మె

న్యూఢిల్లీ, జులై 24

కరాచీ నుండి వెలువడే ఆంగ్ల దిన పత్రిక "సన్" పై నిషేధం విధించినందుకు నిరసనగా పాక్‌లోని పాత్రికేయులు, ప్రెస్ కార్మికులు నేడు 24 గంటల సమ్మె చేశారు.

విజయవాడ అగ్నిబాధితుల సహాయనిధి

మొత్తం రు.24,185-96

విజయవాడ, జులై 23

విజయవాడ అగ్ని బాధితుల సహాయార్థం నిధికిగాను నేటికి మొత్తం రూ. 24,185.96 విరాళాలు అందాయి.

డాక్టర్ కోనేరు మధుసూదనరావు రు. 50 గవర్నర్‌పేట మహంతి మార్కెట్, గోవిందరాజులు మార్కెట్‌ల కూరగాయల వర్తకులు, బట్టల వర్తకులు కలిసి శ్రీయుతులు యలమంచిలి రామస్వామి, యల్లపు నారాయణలద్వారా అందజేసింది. రు50-00.

ఇండిపెండెంట్ అభ్యర్థి గెలుపు

గుంటూరు మున్సిపాల్టీ 20 వ వార్డు ఉపఎన్నికలో

గుంటూరు, జులై 24

నిన్న జరిగిన గుంటూరు మునిసిపాలిటీ 20 వ వార్డు ఉప ఎన్నిక ఫలితం నేడు ప్రకటించారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ అన్వర్ ఎన్నికయ్యారు. శ్రీ అన్వర్‌కు 941 ఓట్లు రాగా, ఆయనతో పోటీచేసి ఓడిపోయిన అభ్యర్థి శ్రీ కె నాగేశ్వరరావుకు 15 ఓట్లు వచ్చాయి.

విజయవాడ సూపర్‌బజార్‌కు రు. 2 లక్షల లాభం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జులై 23

1971-'72లో విజయవాడ సూపర్ బజార్‌కు రెండు లక్షల రూపాయల లాభం వచ్చింది.

సూపర్‌బజార్ యాజమాన్య కమిటీ డి. ఆర్. ఓ శ్రీ కుమారస్వామిరెడ్డి అధ్యక్షతన నేడు సమావేశమయింది.

సూపర్ బజార్‌లో పనిచేసే ఉద్యోగుల కరువుభత్యాన్ని నెలకు రు 10 నుండి 30 వరకు పెంచాలని కమిటీ నిర్ణయించింది.

ఉద్యోగులు ప్రస్తుతం 14 తరగతులలో వున్నారు. వీరిని 5 తరగతుల క్రింద విభజించాలని నిర్ణయించింది.

ప్రకాశం శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని విజయవాడలోని ప్రకాశకళాశాలకు చెందిన ఒక ఉత్తమ విద్యార్థికి స్వర్ణ పరకాన్ని యివ్వ నిశ్చయించింది. ఇందుకై రు. 3 వేలను కేటాయించింది.

ఊరియ రక్షణ నిధికి రు. 10వేలు యివ్వాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రికి యీ నిధిని అందచేస్తారు.

హిందుస్థాన్ కెమికల్స్ ఫ్యాక్టరీ కార్మికుల ప్రదర్శన

అధికవేతనాలకోసం

పాన్వెల్ (మహారాష్ట్ర), జులై 23

ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ ఆర్గానిక్ కెమికల్స్ ఫ్యాక్టరీకి చెందిన 1000 మంది కార్మికులు అధిక వేతనాలు డిమాండ్ చేస్తూ నేడు ప్రదర్శన చేశారు.

ఇక్కడికి దగ్గరగావున్న దాసయన్ని వద్ద ఆ ఫ్యాక్టరీ ఉంది రేవటినుంచి నిరవధిక సమ్మె ప్రారంభించ వలసిందిగా కార్మికుల యూనియన్ పిలుపునిచ్చింది.

సమ్మెకు పిలుపు ఇచ్చిన అనంతరం, నేటి రాత్రి ఫ్యాక్టరీ యజమానులు కార్మిక ప్రతినిధులతో చర్చలు ప్రారంభించారు.

దక్షిణ కొరియా నుంచి అమెరికా సైన్యం వైదొలగాలి

ఉత్తర కొరియా కాన్సుల్ జనరల్ డిమాండ్

చండీఘర్, జులై 23

కొరియా శాంతియుతఏకీకరణకు అనువు తించేందుకు దక్షిణకొరియా నుంచి తక్షణమే అమెరికా సైన్యాలను, ఇతర విదేశీ బలగాలను ఉపసంహరించాలని ఛండీగఢ్‌లోని ఉత్తరకొరియా కాన్సుల్ జనరల్ డిమాండ్ చేశారు.

బారత్-కొరియామైత్రీ సంఘం, చండీఘర్ శాఖ ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

దక్షిణకొరియాలో యింకా ఏడేళ్ళు సైన్యాలు ఉండాల్సిన అవసరం లేదు కొరియాప్రజలదే కొరియా. కొరియా ఏకీకరణ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

తమదేశ ప్రజలు విదేశీదాస్యాన్ని అనుమతించబోరు. స్వాతంత్ర్యాన్ని, కొరియా శాంతియుత ఏకీకరణను కొరియా ప్రజలు సాధిస్తారని ఆయన చెప్పారు.

ఏకీకరణను కొరియా ప్రజల పోరాటాన్ని సామ్రాజ్యవాదఅభివృద్ధినిరోధకశక్తులుఅడ్డుకుంటున్నాయి.శాంతి,శాంతియుత ఏకీకరణను జరపరుస్తున్నట్లు సామ్రాజ్యవాదులు, అభివృద్ధినిరోధకులు నటిస్తున్నారు. అయితే వాస్తవంలో భౌగోళిక విభజనను శాశ్వతం చేయడానికి కుట్రలు ఎన్నుతున్నారని ఆయన తెలిపారు

బలప్రయోగాన్ని విరమించి, శాంతియుత మార్గాల్లోద్వారా ఉభయదేశాల ఏకీకరణను కృషిచేసేందుకు ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య నుదిరిన ఒప్పందంవల్ల ఈ మహాసభ హర్షాన్ని వ్యక్తంచేస్తూ ఉత్తర కొరియా ప్రధానికి సందేశం పంపించింది.

కొరియా ఏకీకరణకు యిది చారిత్రాత్మక ఒప్పందం అని, యిది పెద్ద విజయం అని ఆ సందేశంలో వర్ణించారు. ఆసియాలోని ఈ ప్రాంతంలో ఉద్రిక్తతను తగ్గించడానికి ఈ ఒప్పందం దోహదపడుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు

అంతకు ముందు మహాసభకు పండిట్ పంత్రి శ్రీ రతన్‌సింగ్ ప్రారంభిస్తూ తమ అంతరంగిక సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొనేందుకు ఉత్తర, దక్షిణ కొరియాలు ఆచర్యం ప్రదర్శించాయని, ఈ పద్ధతినే ఉత్తర, దక్షిణ వియత్నాంలు అనుసరించాలని తెలిపారు.

జూలై 26 భూసంస్కరణల జైత్రయాత్ర

విశాలాంధ్ర ప్రత్యేకానుబంధం

భూస్వామ్య విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలనీ, సమగ్ర భూ సంస్కరణలు అమలు జరపాలనీ జూలై 26 వ తేదీన రాజధాని నగరం హైదరాబాద్‌లో జరుగనున్న లమ్యూనిస్టు – కాంగ్రెస్ సంయుక్త ప్రదర్శన సందర్భంగా విశాలాంధ్ర ప్రత్యేకానుబంధం వెలువడుతుంది.

భూస్వామ్య వ్యవస్థ రద్దుకై జాతీయోద్యమ కాలంనుండి జరిగిన రైతాంగ వ్యవసాయ కార్మిక పోరాటాలు, భూ సంస్కరణల చట్టాల చరిత్ర, గరిష్ఠ పరిమితి తగ్గింపుకై జరిగిన పోరాట సమీక్ష, మున్నగు అంశాలపై వ్యాసాలు, వివిధ పరిశీలన పత్రాలు, తీర్మానాలతో వెలువడుతుంది

ఏజంట్లు, పాఠకులు గమనించ గోరుతున్నాం.

—మేనేజర్

ఆరోగ్య సెస్

కేంద్రం పరిశీలన

తిరువనంతపురం, జులై 23

ప్రజలకు ఆరోగ్య సదుపాయాలు మరింత మెరుగుపరచేందుకు వీలుగా ఆరోగ్య సెస్‌ను విధించే ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని కేరళ ఆరోగ్య మంత్రి శ్రీ దాలకృష్ణన్ నేడు చెప్పారు. ఈ నెల 25 నుండి ఢిల్లీలో జరిగే రాష్ట్ర ఆరోగ్య మంత్రుల సమావేశంలో ఈ విషయం చర్చకు వస్తుందని ఆయన చెప్పారు. నేడు ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

కేరళలో ప్రతి 5 వేలమంది జనాభాకు ఒక గ్రామీణ డిస్పెన్సరీ చొప్పున ఏర్పాటు చేసే పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని ఇందుకై కేంద్ర సహాయాన్ని తాము కోరదల్చామని ఆయన చెప్పారు.

కేరళలో శిక్షణ పొందిన వైద్యులు ఇప్పటికే తగినంతమంది ఉన్నారని ఆయన చెప్పారు, అందువల్ల ప్రతి 2 వేల మంది జనాభాకు డిస్పెన్సరీని ఏర్పాటుచేసి, అల్లోపతి, ఆయుర్వేదం, హోమియోలో ఎందులోనో ఒక వైద్య విధానంలో శిక్షణనిచ్చి, వైద్యుల్ని నియమించాలనే కేంద్ర పథకానికి తాము అనుకూలంగా లేమని ఆయన చెప్పారు.

ఆల్లోపతిలో వైద్య కళాశాలల అనుబంధంగా అవసరమైన పరికరాలతోగాను సోషియల్ 10 లక్షల రూపాయల సహాయాన్ని అందచేయడానికి ముందుకు వచ్చింది. ఈ విషయంపై కేంద్రం అమోదాన్ని పొందేందుకు ఢిల్లీలో తాను ప్రయత్నిస్తానని శ్రీ దాలకృష్ణన్ చెప్పారు.

రాష్ట్రంలో తాలూకా, జిల్లా ఆస్పత్రులలో వార్డుల నిర్మాణానికిగాను ఎల్.ఐ.సి. నుండి కోటిరూపాయల సహాయం పొందేందుకు తాను బొంబాయివెళ్ళి ప్రయత్నిస్తానని ఆయన చెప్పారు.

కొండపల్లిలో కమ్యూనిస్టు కార్యకర్త మృతి

విజయవాడ, జులై 23

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా కొండపల్లి గ్రామ పార్టీ శాఖ సభ్యులు శ్రీ యం. ఇస్మాయిల్ ఈ నెల 13 వ తేదీన అకాల మరణం చెందారు.

శ్రీ ఇస్మాయిల్ పైలరు వృత్తితో పేదరికాన్ని అనుభవిస్తూ పార్టీ కార్యక్రమంలో తన శక్తికొంది పని చేస్తూ ఆదర్శ జీవితాన్ని గడుపుతూ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నారు. వీరికి ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

ఇస్మాయిల్ మరణానికి గ్రామ కమ్యూనిస్టు పార్టీ శాఖ తన ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతూ. ఆ కుటుంబానికి సానుభూతిని తెలియచేసింది.

ఇస్మాయిల్ అంత్యక్రియలకు బందువులు, మిత్రులు, కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ మల్లిడి కోటయ్య, మైలవరం బ్లాక్ కమ్యూనిస్టు నాయకులు శ్రీ బుడి వెంకట్రామయ్యలు హాజరయ్యారు.

మధుదండావతే విమర్శ

భూ సంస్కరణల విషయమై

న్యూఢిల్లీ, జులై 23

భూ సంస్కరణల విషయంలో, భూస్వాముల ప్రయోజనాల కోసం పని చేసిన ముఖ్య మంత్రుల వత్తిళ్ళకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ లొంగిపోయిందని సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మధు దండావతే నేడొక్కడ ఒక ప్రకటనలో అన్నారు

భూ సంస్కరణలపై ఉన్నతాధికార కమిటీ చేసిన కొన్ని ముఖ్యమైన సిఫారసులను కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ నీరుకార్చిందని ఆయన విమర్శించారు.

ఉన్నతాధికార కమిటీ సిఫారసు చేసిన మేరకు 1970 సెప్టెంబరు 26 నుంచి కాకుండా 1971 జనవరి 24 నుంచి భూ సంస్కరణలను అమలుపరచాలని ముఖ్యమంత్రులు చేసిన విజ్ఞప్తిని వర్కింగ్ కమిటీ ఆమోదించడాన్ని శ్రీ దండావతే విమర్శించారు.

భూసంస్కరణలకు సంబంధించిన మినహాయింపుల విషయంలోకూడా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ, ముఖ్యమంత్రుల వత్తిడికి లొంగిపోయిందని విమర్శించారు.

సింధ్‌లో బంగ్లాదేశ్ తరహా ఉద్యమం

సింధ్ నాయకులు సయ్యద్ వెల్లడి

కరాచీ, జులై 23

సింధ్ ప్రజలను దోపిడీచేసే విధానాన్ని అంతం చేయడానికి లేదా సింధ్‌దేశ్‌ఆవిర్భావానికి దారితీసే బంగ్లాదేశ్ నమూనా ఉద్యమాన్ని సింధ్‌లో సాగించనున్నామని సింధ్ ప్రముఖ నాయకులు జి. యం. సయ్యద్ వెల్లడించారు.

యు. ఎస్. ఐ విలేకరికి యిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పై విధంగా చెప్పారు.

పేర్ ముజిబుర్ రహ్మాన్ ఆవామీలీగ్ 6 అంశాల కార్యక్రమాన్ని పేర్కొంటూ ఫెడరల్ ప్రభుత్వం రక్షణ, విదేశీ వ్యవహారాలు, ద్రవ్య సంబంధమైన విషయాలను మాత్రమే నిర్వహించవలసి ఉంటుని ఆయన అన్నారు.

ప్రస్తుత పాలన వ్యవహారాలలో తాము విసిగిపోయాం. ప్రస్తుత వ్యవస్థ క్రింద ఎక్కువ కాలం ఉండడాలం. వారు తమతో ఒప్పందానికైనా రావాలి లేదా స్వతంత్ర సింధ్‌దేశ్ అయినా అవతరించాలి అని ఆయన స్పష్టీకరించారు.

400 మంది మృతి?

ఇథియోపియా ఘర్షణలలో

కరాచి, జులై 23

గత 15 రోజులలో సిందుకో జరిగిన భాషా అల్లర్లలో దాదాపు 400 మంది మరణించి ఉంటారని జైసింధ్ నాయకుడు సయద్ చెప్పారు.

సింధ్‌ని అధికార భాషగా చేస్తూ వచ్చిన బిల్లుకు నిరసనగా జరిగిన ఘర్షణలనుగురించి అధికార యుతమైన సమాచారం ఏదీ ఇంతవరకు వెలువడలేదు. మరణించిన వారిలో హెచ్చు మంది ఉర్దూ భాష మాట్లాడే వారేనని వీరిలో హెచ్చు మంది ఖారీలు, గృహదహనాల సందర్భంగా సైన్యాలు లేక పోలీసుల కాల్పులలో మరణించిన వారని ఆయన చెప్పారు.

జంధ్యాలనారాయణశాస్త్రి మృతి

విజయవాడ, జులై 24

కందుకూరు ప్రభుత్వ కళాశాల ఆంధ్ర భాషా శాఖాధిపతి శ్రీ జంధ్యాల లక్ష్మీ నారాయణ శాస్త్రి ఈ నెల 21 వ తేదీ శుక్రవారం ఉదయం కందుకూరులో మరణించారు. ఆయన వయస్సు 38 సంవత్సరాలు ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ నారాయణశాస్త్రి మృతిపట్ల కందుకూరు ప్రభుత్వకళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ, కళాశాలకు రెండురోజులు మూసివేశారు.

శ్రీ నారాయణశాస్త్రి కవి, రచయిత, వైజయంతి, సులోచన, ఎర్రమా నాటకం మొదలైన గ్రంథాలు రచించారు. ఆయన గుంటూరు ఆంధ్రక్రైస్తవ కళాశాల, శ్రీకాకళం, అనంతపురం, నెల్లూరు కళాశాలల్లో పనిచేశారు.

మత్స్య పారిశ్రామిక విద్యార్థికుల కడగండ్లు

ఏజయవాడ, జులై 24

మత్స్య పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం, నావిగేషన్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ పట్టభద్రులు ఉద్యోగాలు లేక తీవ్రమైన యిబ్బందులను ఎదుర్కొంటున్నారు.

మత్స్య పరిశ్రమలో ఇన్‌స్పెక్టర్లుగా నియమించే ఉద్దేశ్యంతో ప్రభుత్వం 1967 లో కాకినాడలో పట్టభద్రులనిమిత్తం మత్స్య పరిశ్రమకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం, నావిగేషన్ పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమో కోర్సులనుప్రారంభించింది.

రెండు బాచ్‌లు డిప్లమో కోర్సును పూర్తి చేసిన అనంతరం ప్రభుత్వం కోర్సును ఏకారణం చేతనో రద్దు చేసింది. ఈ రెండు బాచ్‌లలో వుత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రభుత్వం ఇంతవరకు ఉద్యోగాలు కల్పించలేదు. యితరచోట్ల వుద్యోగాలు పొందే అవకాశం కూడా వీరికి లేదు

డిప్లమో పొందిన వారికి చేపల వేటకు వినియోగించే మోటారు బోట్లను సరఫరా చేయనున్నట్లు ప్రభుత్వం ఒక జి. ఓ. ను కూడా గతంలో జారీ చేసింది.

అందుచేత ప్రభుత్వం వెంటనే వీరికి వుద్యోగాలు కల్పించదలసివుంది. లేదా కనీసం చేపలవేటకు వినియోగించే మోటారు బోట్లను సరఫరా చేయటం ఎంతయినా అవసరం.

డాక్టరు నిర్లక్ష్యం

తిరువనంతపురం, జులై 23

గుర్తు తెలియని భిక్షుకుడు ఎవిలోయినట్లు సర్టిఫికెట్టుయివ్వగా, అతనిశవాన్ని శవాలగదిలో వుంచటం, శవాల గది నుండి ప్రాణంతో భిక్షుకుని శవాన్ని తిరిగి ఆస్పత్రికి తీసుకువచ్చిన ఘటనను కేరళ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ యన్. కె దాలకిష్టన్ నేడిక్కడ పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

రెండురోజుల క్రితం గుర్తుతెలియని భిక్షుకుడు స్పృహ లేని స్థితిలో పడివుండగా స్థానిక అధికార్లు ఇక్కడికి 35 కిలోమీటర్ల దూరంలోగల చిరయాంకిల్ ప్రభుత్వ ఆస్పత్రిలో అయన్ను చేర్చారు. పిన్న వుదయం డ్యూటీలో వున్న డాక్టరు భిక్షుకుడు మరణించాడని సర్టిఫికెట్ యిచ్చి, అతని శవాన్ని శవాల గదిలోవుంచవలసిందిగా వుత్తర్వు యిచ్చారు. 12 గంటల అనంతరం భిక్షు పని శవాన్ని శ్మశానవాటికకు రీసుకవెళ్ళేనిమిత్తం ఆస్పత్రి పనివారు శవాల గదిలోకి వెళ్ళి చూడగా, భిక్షునికి శ్వాస ఆడుతున్నది. వెంటనే వారు అతనిని వార్డులోకి తీసుకవచ్చారు. అయితే చికిత్స చేసినప్పటికి ప్రయోజనం లేకపోయింది. రెండు గంటల అనంతరం అయన మరణించాడు. సర్టిఫికెట్ ఇచ్చిన డాక్టరును సస్పెండ్ చేయటం జరిగిందని మంత్రి తెలియజేశారు.

హైద్రాబాద్ ప్రజా ప్రదర్శనకు పెద్ద ఎత్తున తరలిరండి

విద్యార్థి ఫెడరేషన్, స్టూడెంట్స్ యూనియన్‌ల సంయుక్త ప్రకటన పిలుపు

హైదరాబాదు, జులై 23

ఆంధ్రప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ విభాగంలు నేడొక సంయుక్త ప్రకటన చేస్తూ బుధవారంనాడు హైదరాబాదులో జరుగనున్న ప్రజా ప్రదర్శనలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాల్సిందిగా పిలుపు నిచ్చారు.

సమగ్ర భూసంస్కరణల అమలు కు డిమాండ్ చేస్తూ జరిగే ఈ ప్రజా ప్రదర్శనలో అభిప్రాయాలలో తేడాలున్నప్పటికీ విద్యార్థులంతా పాల్గొనాలని ప్రకటన విజ్ఞప్తి చేసింది.

విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ్‌పాషా స్టూడెంట్స్ యూనియన్ కన్వీనర్ శ్రీ ఆర్. వెంకటట్రామరెడ్లిలు సంయుక్త ప్రకటనను చేశారు.

"భూ సంస్కరణల అమలును వ్యతిరేకించేందుకు ప్రయత్నిస్తున్న పూడర్ అభివృద్ధి నిరోధక శక్తులన్నిటినీ ఎదుర్కొనేందుకు ప్రజాతంత్ర శక్తులన్నీ తక్షణం సమైక్యమై ముందుకుసాగడం వారిదాధ్యతఅని ప్రకటన తెలిపింది దేశంలోని ప్రతి ప్రజాతంత్రఉద్యమంలోను అగ్రభాగాన నిలచిన యువజనులు విద్యార్థులు, తీవ్ర భూ సంస్కరణలను బలపర్చడంలో వెనకబడబోరు అని ప్రకటన ఉద్ఘాటించింది.

గౌహతి, జులై 23.

గోయల్‌పారా జిల్లా భూటీ వద్ద బ్రహ్మపుత్రానది వీటిమట్టం ప్రమాదస్థాయి 311 సెంటిమీటర్ల పైగా వుందని నేటి రాత్రి ఇక్కడికిఅందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

జైత్రయాత్ర

(1 వ పేజీ తరువాయి)

పాటి వెంకటరత్నం, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు కచెవరపు సులేమాన్‌లు పాల్గొన్నారు.

ఈ దశం ఉదయం బయలుదేరి గొల్లనపల్లి, చిక్కవరం, గోవవరపుగూడెం, పురుషోత్తపట్టణం, కొండపాపులూరు, బాహుబలేంద్రునిగూడెం, గన్నవరం, దావాజిగూడెం, తేలప్రోలు, చిరివాడ, తిప్పనగుంట, అడుగొలను, కానుమోలు, దంటగుంట, వీరవల్లి గ్రామాలలో ప్రచారం సాగించింది. మొత్తం 35 గ్రూపు మీటింగులు జరిగాయి ప్రజలంతా ఎంతో వుత్సాహంతో, ఆసక్తితో భూగరిష్ట పరిమితి విధింపుతోసహా, సమగ్ర భూ సంస్కరణలను గూర్చి, జూలై 26 ప్రదర్శనసుగూర్చి విస్తృత ప్రచారం సాగించింది.

40 గ్రామాలలో భూ సంస్కరణల ప్రచారం

భువనగ

రాజధానిలో భూసంస్కరణల సంయుక్త మహా ప్రదర్శన

రాష్ట్రం నలుమూలలనుండి వేలాది ప్రదర్శకుల పయనం

సైకిల్ యాత్రలు, దళ ప్రచారాలతో ప్రథమ దశ దిగ్విజయంగా ముగింపు

విజయవాడ, జూలై 24

సమగ్ర భూసంస్కరణలకై సత్వర చర్యలు తీసుకోవాలని కోరుతూ యీనెల 26 న రాజధానిలో కమ్యూనిస్టుపార్టీ, కాంగ్రెసుపార్టీ, యితర ప్రజా సంఘాల నాయకత్వాన శాసనసభ ముందు జరుగనున్న ప్రజా ప్రదర్శనలో పాల్గొనడానికి రాష్ట్రం నలుమూలలనుండి వేలాది ప్రదర్శకులు బయలుదేరి వెళుతున్నట్లు తాజాగా అందిన వార్తలు తెలుపుతున్నాయి.

కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక, యువజన, విద్యార్థి సంఘాల కార్యకర్తలు నెలరోజులకు పైగా వివిధ ప్రాంతాల్లో చేస్తున్న విస్తృత దళప్రచారం దిగ్విజయంగా ముగిసింది.

విశాఖ జిల్లా నర్సీపట్టణం తాలూకాలో తాలూకా యువజన సంఘ కన్వీనరు శ్రీ వై. మాకిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ సాపిరె, బిచ్చావేట, మాకవరపుపాలెం, కోట పుర్లు ఫిర్కాలలో హైదరాబాదు భూ సంస్కరణల ప్రదర్శనపై బహిరంగ సభలు, గ్రూపు మీటింగులు జరిపి ప్రచారం చేశారు

మిగతా ఫిర్కాలలోకూడా భూసంస్కరణల ప్రదర్శనపై ప్రచారం ఒక కార్యక్రమం మేరకు జరుపుకున్నారు.

నడకుదురు

కృష్ణాజిల్లా నడకుదురులో యీ నెల 18 వ తేదీన హైదరాబాదు భూసంస్కరణల ప్రదర్శనను పురస్కరించుకొని తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నాదెళ్ళ నాగయ్య అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. హైదరాబాదు ప్రదర్శన, భూసంస్కరణల ప్రాధాన్యతను గురించి కృష్ణాజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మాలెంపాటి బాలకృష్ణారావు, శ్రీ కొల్లి నాగేశ్వరరావు, శ్రీ కాకుమాని దేవసుందరం, శ్రీ సూర్యదేవర నాగేశ్వరరావు, ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ భవానీసేన్ మృతికి సంతాపం తెలుపుతూ తీర్మానించారు.

దివితాలూకాలో

కృష్ణాజిల్లా దివి తాలూకా నుండి ఆరు బస్సులలో 350 మంది ప్రదర్శనలు హైదరాబాదు ప్రదర్శనకు వెళ్ళడానికి సిద్ధంగా వున్నారు.

నడకుదురు వెంటకు నుండి యువజన సమాఖ్య తరపున ఒక బస్సులో ప్రదర్శకులు బయలుదేరనున్నారు.

కుమారి చంద్ర రాజకుమారి నాయకత్వాన మహిళలు కూడా అధిక సంఖ్యలో బయలుదేరడానికి సన్నాహమవుతున్నారు.

మహిళల పై యింకా పెద్ద యెత్తున సంతకాలు జరుగుతున్నాయి.

ఉప్పరపాలెం

గుంటూరుజిల్లా ఉప్పరపాలెం గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం యీ నెల 19వ తేదీన శ్రీ భోగిరెడ్డి సీతారామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ వి. కృపానందం హాజరయారు.

భూ సంస్కరణల మెమొరాండంపై 100 సంతకాలు చేర్పించి, హైదరాబాదు ప్రదర్శనకు ఒకరు వెళ్ళడానికి నిర్ణయించారు.

మూసుకోటలో

వరంగల్ జిల్లా మూసుకోట కొత్త బజారులో భూ గరిష్ట పరిమితిపై సభ జరిగింది శ్రీ చంద్రయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. భూ సంస్కరణలు, హైదరాబాదు ప్రదర్శన గురించి శ్రీ యం. వెంకటమల్లు ప్రసంగించారు.

ముస్త్రేవేడు

వరంగల్‌జిల్లా ముస్త్రేవేడులో యీ నెల 15 వ తేదీన గ్రామ కమ్యూనిస్టుశాఖ సమావేశం శ్రీ పీలం వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. వెంకటమల్లు భూ సంస్కరణలు, హైదరాబాదు సమావేశ ప్రాధాన్యతను వివరించారు.

భవానీసేన్ మృతికి సంతాపంవ్యక్తం చేస్తూ తీర్మానించారు.

వరంగల్ పట్టణంనుండి

వరంగల్ పట్టణంనుండి సుమారు 100 మందితో బస్సు బయలుదేరుతుంది. వీరిలో 25 మంది ప్రజా సేవాదళ్ సభ్యులుకూడా వున్నారు. వీరిలో పట్టణ విద్యార్థి సమాఖ్య తరపున 50 మంది, 50 మంది స్త్రీలు యువ తరపున హాజరవుతారు.

వరంగల్ తాలూకా ఎల్లాపురం పార్టీ యూనిటునుండి ఒక బస్సులో ప్రదర్శకులు బయలుదేరుతున్నారు. వరంగల్ తాలూకా సోమదేవరపల్లినుండి యింకొక బస్సు బయలుదేరుతుంది.

నర్సంపేట తాలూకా కమ్యూనిస్టు, యువజనసంఘాలు 2 బస్సులలో ప్రదర్శకులను పంపుతున్నారు. వారిలో 30 మంది ప్రజాసేవాదళ్ సభ్యులువున్నారు.

నగరంలో యువకులు సైకిల్ రాలీ జరిపారు. సమీపగ్రామాలైన పర్వతపల్లి, ఆరేపల్లి, దర్మవరం, గొర్రెకుంట, కాశీబుగ్గ, గిర్‌కాజీపేట ప్రాంతాల్లోను భూసంస్కరణలపై ప్రచారం జరిపారు

రామచంద్రపురం

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం నుండి హైదరాబాదు భూ సంస్కరణల ప్రదర్శనకు 15 మందిని పంపాలని నిర్ణయించుకున్నారు.

భూ సంస్కరణలు, హైదరాబాదు ప్రదర్శనం ప్రాధాన్యతపై డాక్టర్ స్టాలిన్, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎం. వెంకటేశ్వరరావు ప్రసంగించారు.

భవానీసేన్ మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

వెంటనే గ్రామాలలోను, పట్టణాలలోను చాక డిపోలు తెరవాలని తీర్మానించారు.

ఏలూరు నుండి 3 బస్సులు

భూ సంస్కరణల ప్రదర్శనలో పాల్గొనుటకు అత్యధిక సంఖ్యలో రైతులు, వ్యవసాయ కార్మికులు ముందుకు వస్తున్నారు. ఏలూరునుండి యువ వ్యవసాయకులు వ్యవసాయ కార్మికులు, కార్మికులు మూడు బస్సులలో బయలుదేరుతున్నారు.

వీరివెనుక పుత్సాహంతో మరో మూడు బస్సులకు సరిపడేన జనం పేర్లు యిచ్చి ప్రయాణానికి సిద్ధమైనారు. కాని బస్సులు దొరకటం పెద్ద సమస్యగా తయారైంది. తాలూకాలోని గ్రామప్రాంతాల జనం ప్రదర్శనలో పాల్గొనడానికి పుత్సాహపడుతున్నారు.

పట్టణంలో విజ్ఞాపన పత్రంపై అడుపేల సంతకాలు చేయించారు. ఇంకా సంతకాల కార్యక్రమం కొనసాగుతోంది.

ఒంగోలు తాలూకా నుండి 3 బస్సులలో 200 మంది ప్రదర్శకులు

భూసంస్కరణలకై కమ్యూనిస్టుపార్టీ చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఒంగోలు తాలూకా కమ్యూనిస్టుసమితి ఆధ్వర్యాన యీ నెల 12 వ తేదీన 70 పైకిళ్ళలో రెండు దళాలుగా ఏర్పడి మూడు రోజులలో దాదాపు 50 గ్రామాలలో ప్రచారం చేశారు.

ఒంగోలు తాలూకానుండి హైదరాబాద్‌లో జూలై 26 న జరుగు ప్రదర్శనలో పాల్గొనేందుకు 200 మంది మూడు బస్సులలో బయలుదేరుటకు సన్నాహాలు జరుగుతున్నాయి. తాలూకా యువజన సంఘం తరపున యువకులు ఒక ప్రత్యేక బస్సులో బయలుదేరుతారు. బి. ఎల్. టి. డి. వర్కర్సు మరొక బస్సులో బయలుదేరుతారు.

ఒక దళం త్రోవగుంట బి యల్. టి. డి. కంపెనివద్ద నుండి బయలుదేరింది. శ్రీయుతులు నల్లూరి అంజయ్య, బోడపాటి లక్ష్యయ్య, మన్నె వెంకటేశ్వర్లు, తలశోటి గంగయ్య నాయకత్వాన దాదాపు 30 పైకిళ్ళపై 25 గ్రామాలలో ప్రచారంచేశారు. గ్రామాలలోని పార్టీ కార్యకర్తలు ఆదరాభిమానాలతో భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. అనేక గ్రామాలలో యాత్రాదళానికి బ్యాండు వాయిద్యాలతో స్వాగతంయిచ్చారు.

రెండవదళం శ్రీయుతులు మిడపల వెంకటసుబ్బయ్య, ఎడ్డు సుబ్బారావుల నాయకత్వాన ఒంగోలు నుండి బయలుదేరి 23 గ్రామాలలో ప్రచారం చేసింది.

విజయనగరం నుండి

హైదరాబాదులో యీ నెల 26 వ తేదీన జరగనున్న భూ సంస్కరణల ప్రదర్శనకు వాలంటీర్లను పంపాలని స్థానిక అల్యూమినియం వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ తీర్మానించింది.

బెంగాల్ కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో ప్రముఖులు, భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ భవానీసేన్ మృతికి సంతాపం తెలిపారు.

పై సమావేశం యీనెల 18 వ తేదీన జరిగింది.

నగరంలో ఆహారధాన్యాల దరలు పెరుగుదలకు ఆందోళన వ్యక్తంచేస్తూ, పారిశ్రామిక కార్మికులకు నియ్యం చౌకగా సరఫరా చెయ్యాలని విజ్ఞప్తి చేశారు.

హుజూర్‌నగర్ తా॥లో సైకిల్ యాత్ర

భూ సంస్కరణల చట్టం అమలుకై ఈ నెల 26 వ తేదీన హైదరాబాదులో జరుగు ప్రదర్శనను విజయవంతం చేయవలసిన అవసరం గురించి తాలూకా యువజన వ్యవసాయ కార్మిక సంఘాల నాయకత్వాన ఒక సైకిల్ దళం 8 గ్రామాలలో 3 రోజులు పర్యటించి, గోడల మీద నినాదాలు వ్రాస్తూ, గ్రామాలలో ఊరేగింపులద్వారా ప్రచారం చేసింది.

ఈ దళానికి తాలూకా వ్యవసాయకార్మిక సంఘ కార్యదర్శి శ్రీ గుజ్జల వెంకటరెడ్డి, తాలూకా యువజనసంఘ సహాయ కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణరెడ్డి నాయకత్వం వహించారు.

తనెం 13 వ తేదీన హుజూర్‌నగర్ నుండి సైకిళ్ళమీద బయలుదేరిన దళం చౌటపల్లి, మరంపల్లి, చింతలమ్మగూడెం, పెదవీడు గ్రామాలలో ప్రచారం చేసింది. 14వ తేదీన పెదవీడునుంచిబయలుదేరిగొర్లగూడెం, యాతాలాకిళ్ళగ్రామాలలో ప్రచారం చేసి, సాయంత్రానికి అమరవరం చేరుకున్నారు. 15 వ తేదీన అమరవరం నుంచి బయలుదేరి శ్రీనివాసపురం,లింగగిరి గ్రామాలలో ప్రచారం చేస్తూమధ్యాహ్నం హుజూర్ నగర్ చేరుకున్నారు.

పేదప్రజలు దళ సభ్యులకు భోజన ఏర్పాట్లు చేశారు. కొన్నిగ్రామాలలో భూస్వాములు, వారితొత్తులు దళ సభ్యులకు మంచి నీళ్ళు యివ్వటానికి నిరాకరించి నందున, ప్రజానీకం వారి చర్యలను అసహ్యించుకుంటున్నారు.

దళ సభ్యులు గ్రామాలలో పర్యటించి నప్పుడు పేదప్రజలు నివసించే వాడలకు వెళ్ళి భూసంస్కరణల చట్టాన్ని గురించి భూస్వాములు చేస్తున్న మోసపుప్రచారాన్ని గురించి వివరించారు. ప్రజానీకం అధిక సంఖ్యలో భూసంస్కరణల ప్రదర్శనలో పాల్గొనుటకు ముందుకు వచ్చారు.

చిత్తూరు జిల్లాలో 10 వేల సంతకాలు

భూసంస్కరణ మహజర్లపై

తిరుపతి, జూలై 24

చిత్తూరు జిల్లాలో భూసంస్కరణలకు సంబంధించిన మహజర్లపై 10 వేల సంతకాలు సేకరించాలని యీ నెల 16వ తేదీన యిక్కడ జరిగిన జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం నిర్ణయించింది

సమావేశానికి శ్రీ వి. సుబ్రహ్మణ్యం రెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ భవానీసేన్ మరణానికి సంతాపం, ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ శ్రీ వి. సుబ్రహ్మణ్యం రెడ్డి అధ్యక్షత వహించారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ భవానీసేన్ మరణానికి సంతాపం, ఆయన కుటుంబానికి సానుభూతి తెలుపుతూ శ్రీ వి. సుబ్రహ్మణ్యం రెడ్డి అధ్యక్షత వహించారు.

శ్రీమతి నీలాదేవి భూసంస్కరణల ఉద్యమం కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని వివరించారు. సోవియట్ యూనియన్, హంగేరి పర్యటనానుభవాలను వివరించారు.

తణికెళ్ళ మహిళా మండలిచే పులిహోర పొట్లాలు

ఒమ్మం, జూలై 24

ఖమ్మంజిల్లా తణికెళ్ళ "రవీంద్ర మహిళామండలి" వారు యీ నెల 26 వ తేదీన హైదరాబాదు, భూ సంస్కరణల ప్రదర్శనలో పాల్గొనే వారికి పులిహోరపొట్లాలు అందచెయ్యాలని నిర్ణయించుకున్నారు.

ఈ ప్రదర్శనలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనేట్లు కృషి చేయవలసిందిగా రాష్ట్ర మహిళాసంఘానికి విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెం నుండి ఒకబస్సులో మహిళా ప్రదర్శకులు

కొత్తగూడెం, జూలై 24

కొత్తగూడెం పట్టణ మహిళా సంఘం జనరల్‌బాడీ సమావేశం యీ నెల 14న జరిగింది పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు డాక్టరు వై. స్వరాజ్యం అధ్యక్షత వహించారు.

రాష్ట్ర మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి బిక్షరాణి గౌడ్ సమావేశంలో పాల్గొన్నారు.

రాష్ట్ర మహిళా సమాఖ్య నిర్ణయాలు శ్రీమతి బిక్షరాణిగౌడ్ వివరించారు. ఈనెల 26 వ తేదీన హైదరాబాదులో జరగనున్న భూసంస్కరణల ప్రదర్శనకు ఎక్కువ సంఖ్యలో కార్మిక, కర్షకులతోపాటు, మహిళలు గూడా పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెం నుండి 5000 సంతకాలతో ఒక బస్సులో మహిళలు హైదరాబాద్ ప్రదర్శనలో పాల్గొంటారని అందుకు తాము తీవ్ర కృషిచేస్తామని, పట్టణ మహిళాసంఘ కార్యదర్శి శ్రీమతి యం. భాగ్యలక్ష్మి తెలియచేశారు.

గిద్దలూరుతాలూకా భూసంస్కరణల సదస్సు

గిద్దలూరుతాలూకా భూసంస్కరణల సదస్సు శ్రీ బెల్లంకొండ వెంకటరంగయ్య అధ్యక్షతన యీ నెల 17 న జరిగింది. వక్తలను శ్రీ తుపాకుల బసవయ్య సభికులకు పరిచయం చేశారు. సదస్సుకు 400 మంది హాజరైనారు.

సదస్సును శ్రీ పూల సుబ్బయ్య ప్రారంభిస్తూ, "నూటికి 15 మందిగావున్న భూస్వాముల చేతుల్లో, 80 వంతుల భూమి కేంద్రీకరించబడి వుంది. నూటికి 82 మందివున్న సన్నకారు రైతులకు, యెకరా, రెండు యకరాల కంటే భూమిలేదు.

ఈఅంతరంపోయి, దున్నే వానికే భూమి రావాలంటే సమగ్ర భూ సంస్కరణలు వెంటనే అమలు జరగాలి. ఆ నాడే దేశ సాంఘిక, ఆర్థిక ప్రగతి సాధించబడుతుందాని చెప్పారు.

కేంద్ర భూసంస్కరణల కమిటీ ఏరి మిత్రుల్లోనైనా వెంటనే సంపూర్ణ కౌసనం తెచ్చి, మిగులుభూమిని దున్నే వారికి యివ్వాలని కోరుతూ సభాధ్యక్షులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

అధ్యక్షులుగా శ్రీ బత్తుల ఆదెయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ మానం సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బెల్లంకొండ వెంకట రంగయ్య, కార్యదర్శులుగా శ్రీయుతులు నెమలిదిన్నె చెన్నారెడ్డి, కర్లాటి నాగిరెడ్డి, 5 మంది గురితో కార్యవర్గం ఎన్నుకోబడింది.

శ్రీ బెల్లంకొండ వెంకట కొండయ్య అధ్యక్షతన రాత్రి బహిరంగ సభ జరిగింది. జిల్లాయువజన నాయకులు శ్రీ అవుల యీశ్వర రెడ్డి తమ సోవియట్ పర్యటన అనుభవాలను తెలియజేశారు.

శ్రీ పూల సుబ్బయ్య హైదరాబాదులో కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెసు సంయుక్త ఆధ్వర్యాన జరగనున్న ప్రజా ప్రదర్శన ప్రాముఖ్యతను వివరించారు

శ్రీమతి నీలాదేవి భూసంస్కరణల ఉద్యమం కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని వివరించారు. సోవియట్ యూనియన్, హంగేరి పర్యటనానుభవాలను వివరించారు.

నర్సీపట్నం, చింతపల్లి తాలూకాల సంయుక్త సదస్సు

నర్సీపట్నం, జూలై 24

విశాఖజిల్లా నర్సీపట్నం, చింతపల్లి తాలూకాల సంయుక్త భూసంస్కరణల సదస్సు నర్సీపట్నంలో ఈ నెల 14వ తేదీన జరిగింది. 60 గ్రామాల నుండి 400 మంది హాజరయారు.

పై రెండు తాలూకాల కమ్యూనిస్టుపార్టీ, రైతు, వ్యవసాయ కార్మిక, యువజన సంఘాల ఆధ్వర్యాన సదస్సు జయప్రదంగా నిర్వహింపబడింది. వీరిలో 200 మంది గిరిజనులు,అనేకమంది మహిళలు కూడా పాల్గొన్నారు.

స్థానిక న్యాయవాది, నర్సీపట్నం పంచాయతి సమితి అధ్యక్షులు, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు అయిన శ్రీ కేతిరెడ్డి వెంకట్రావు అధ్యక్షత వహించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ కె. గురుమూర్తి, జిల్లా చేనేత కార్మిక సంఘ నాయకులు శ్రీ కె. నారాయణమూర్తి, చింతపల్లి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సాగిన వీరన్నపడాల్, నర్సీపట్నం తాలూకా యువజన సమాఖ్య నాయకులు శ్రీ మాకిరెడ్డి, స్థానిక న్యాయవాదులు శ్రీ ఆవంట లక్ష్మణరావు దీక్షితులు, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ మేకా సూరిదాసు సదస్సులో ప్రసంగించారు.

సభాధ్యక్షులు శ్రీ కేతిరెడ్డి వెంకట్రావు ఉపన్యసిస్తూ దేశానికి రాజకీయ స్వాతంత్ర్యం వచ్చి పాతిక ఏళ్ళు గడచినప్పటికి ఆర్థిక స్వాతంత్ర్య పోరాటం ఇప్పుడే ప్రారంభం అయినదని, ఈదశలో ప్రజలలో చైతన్యం పెరగవలసి, ఐక్యత ఎంతో అవసరమని ఉద్బోధించారు.

జిల్లా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి, ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ కె. గురుమూర్తి భూ సంస్కరణల ప్రాధాన్యతను వివరిస్తూ, తీవ్ర భూ సంస్కరణలకై ప్రజలలో గల వాంఛలకు అనుగుణంగా సరియైన శాసనం జరగాలనీ, అందుకు ప్రజల్లో పోరాట చైతన్యం కావాలనీ చెప్పారు, హైదరాబాదు ప్రదర్శన ప్రాధాన్యతను తెలియజేశారు

చింతపల్లి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సాగిన వీరన్నపడాల్ ఉపన్యసిస్తూ గిరిజన ప్రజల అభివృద్ధికి వ్యవసాయం పురోదిగా వుండాలని అందుకు గానుగ సాగుకు లాయకైన అటవీ భూములను రిజర్వు ఫారెస్టు నుండి విడదీసి, గిరిజన ప్రజలకు ఆ భూములన్ని పంచిననాడే కొంతైనా గిరిజనాభివృద్ధి జరుగుతుందనీ, యిందుకు గిరిజనులు పెద్ద ఎత్తున పోరాటాలు సాగించాలని విజ్ఞప్తి చేశారు

స్థానిక న్యాయవాదులు శ్రీ ఆవంట లక్ష్మణరావు, శ్రీ డి. ఆర్. దీక్షితులు, జిల్లా చేనేత కార్మికసంఘ నాయకులు శ్రీ కోమాకల నారాయణమూర్తి, యూత్ ఫెడరేషన్ నాయకులు శ్రీ వై మాకిరెడ్డి, జిల్లా వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ మేకా సూరిదాసు ఉపన్యసించారు.

భూసంస్కరణలపై ప్రచారం

ఈ సదస్సుకు ముందు భూ సంస్కరణల ప్రచార దళం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ యన్. సాంబిరెడ్డి, యువజన సమాఖ్య నాయకత్వాన పైకిళ్ళపై వారం రోజులు నర్సీపట్నం తాలూకాలో వివిధ గ్రామాలు తిరిగి భూ సంస్కరణలు, హైదరాబాదు ప్రదర్శనపై ప్రచారం చేశారు.

అట్లాగే చింతపల్లి తాలూకాలో కాలినడకన శ్రీయుతులు సాగిన వీరన్నపడాల్, కంకిపాటి సీనియర్ మల్లుపడాల్, నీరబల బాలయ్య, మామిడిచంద్రరావు, కె.రామారావు, కె. మల్లుపడాల్ (జూనియర్), కొర్రి మల్లయ్య సమగ్ర భూ సంస్కరణల గురించి ప్రచారం చేశారు. నర్సీపట్నం సదస్సు నిర్వహణ బాధ్యత శ్రీ టి. వి. సత్యనారాయణ, మాకిరెడ్డి దేవుడు, చుక్కల రాజారావు నిర్వహించారు.

నిజామాబాదు, కరీంనగర్ జిల్లాల్లో విస్తృత ప్రచారం

నిజామాబాదులో దర్‌ఫెల్లిలో యిటీవల భూ సంస్కరణలపై సదస్సు జరిగింది

ముగ్గురు, నలుగురుయువకులు సైకిళ్ళపై కరపత్రాలు తీసుకుని యీ సదస్సుగురించి సుమారు 50-60 గ్రామాలలో ప్రచారం జరిపారు భూములు సీలింగు గురించి ప్రచారం చేస్తూ, దర్‌ఫెల్లి సదస్సుకు రమ్మని, రైతాంగాన్ని, వ్యవసాయ కార్మికులకు పిలుపిచ్చారు.

సుమారు 5, 6 వేల మంది వ్యవసాయ కార్మికులు ఉదయం 10, 11 గంటలకే దర్‌ఫెల్లి చేరుకున్నారు. సదస్సు, బహిరంగసభ ప్రదర్శన ముగియగానే సీలింగు వివరాలు తెలుసుకొని అందులో తాము నిర్వహించవలసిన పాత్రను సంతోషంతో స్వీకరించి, హైద్రాబాద్ ప్రదర్శనలో పాల్గొంటామని వాగ్దానం చేసివోయారు.

భూస్వామ్య వర్గాల మోసపు ఎత్తుగడలు

దాదాపుండి భూస్వాములు రైతాంగాన్ని మోసం చేస్తూనే వున్నారు. శ్రీ రామ భూపాల్‌రెడ్డి, అతని సోదరులు వేల యకరాల భూస్వాములు. వీరు కరీంనగర్ జిల్లాలోని క్రొహెడ, తంగెళ్ళపల్లి తదితర గ్రామాల్లో తమ భూములను పాత స్టాంపు కాగితాలపైన, బినామీ ట్రాన్స్‌ఫర్లు చేస్తున్నారు.

తెల్లడి రైతాంగం, లక్షలడబ్బు యిచ్చి రాయించుకుంటున్నారు. ఇదే పద్ధతి కన్నేపల్లి అక్కన్నపేటగ్రామాలలో దాహాటంగా జరుగుతోంది. ఇటువంటి చుటనను నిజామాబాదుజిల్లాలోని తుర్కపల్లి, వన్నాజిపేట, దర్‌పల్లి, తదితర గ్రామాలలో వందల, వేల సంఖ్యలో భూములు జరుగుతున్నాయి.

తాలాకాలం నుండి నిరాశ, నిస్సహాయతో హతాశులైన రైతాంగం, భూమి కొరకు తహ తహ లాడుతున్న వ్యవసాయ కార్మికులు. యీ మోసానికి గురౌతున్నారు. కాని లీగల్‌గా మాట్లాడుకు గ్రామాల్లోని పటేల్ పట్వారీలు, తహసీల్‌లోని గుమాస్తాలు,తహసీల్‌దార్లు విచ్చలవిడిగా ఉపయోగపడుతున్నారు ఒక సంవత్సరం వరకూ ధాన్యమార్పుకు రు. 1000 లంచాలు పుచ్చుకుంటున్నారు. ఈ విధంగా 3 సంవత్సరాల వరకు మార్పించుకుని రు. 3000 లు యిస్తామన్నారట. ఇందులో నకీలు, పట్వారీలు, గిర్దావరులు, తహసీల్దార్లు బాహాటంగా ముడుపులు స్వీకరిస్తున్నారు.

కమ్యూనిస్టుపార్టీ, ప్రగతిశీల శక్తుల కర్తవ్యం:

గ్రామీణ ప్రాంతాలలో యేలాంటి మోసాలకు, దొంగమార్పిడులకు వ్యతిరేకంగా ప్రజల చైతన్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతేనావుంది. కమ్యూనిస్టుపార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం తమ స్వతంత్ర పాత్ర నిర్వహిస్తూనే కాంగ్రెసులోని ప్రగతిశీల శక్తులను, ఇతర ప్రజాతంత్ర శక్తులను యేకం చేయాలి. గ్రామాల్లో సభలు, ప్రదర్శనలు, పెట్టి భూస్వాముల యెత్తులను చిత్తుచేయాలి అందగాండి అధికారులకు వ్యతిరేకంగా, ఉద్యమాలు నిర్వహించాలి. ఇది జరుగనిదే మిగులుభూములు యెంత తక్కువ సీలింగు పెట్టినా, చేతికిరావు,

జూన్ మాసం మొదటి వారంలో, అసెంబ్లీ ముందు ప్రదర్శన గురించి, జిల్లావారీ కార్యకర్తలు విభజించే సమయంలో అ నాను తీసుకున్న జిల్లావారీ సంఖ్య, అక్రమావారీలో సాధ్యమా అని అనిపించింది కాని భూ సంస్కరణల ప్రచారం, సీలింగు విషయాలు ప్రజలవద్దకు వెళ్ళినకొలది జనం కదులుతూ వున్నారు నిజామాబాదు నుండి 100 మంది రావాలని 10000 సంతకాలు చేయించాలని నిర్ణయించడం జరిగింది.

కాని 250 మంది హైద్రాబాదు రావటానికి తమ తమ పేర్లు ఇవ్వడం జరిగింది. 25000 సంతకాలు జరిగాయి. కరీంనగర్ జిల్లానుండి ఒకటి, రెండు బస్సుల్లో కార్మికులు హైదరాబాదు వచ్చి, రైతులకు, వ్యవసాయ కార్మికులకు సంఘీభావాన్ని తెలియాలని భావించగా, ప్రతి కార్మిక సంఘం ఒక్కొక్క బస్సు చొప్పున బస్సుల్లో, 8 సంఘాల నుండి 400 మంది కార్మికులు హైదరాబాదు వెళ్ళాలని నిశ్చయించుకున్నారు అదేరీతి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘంనుండి క్రొత్తపెల్లి ప్రాంతం, ఒకబస్సు నకుపాలని భావించగా యిప్పుడు 2, 3 వరకు వెళ్ళే అవకాశం కనబడుతోంది.

యెన్నో గ్రామాల నుండి. జనం రోజూ వస్తూ మేము హైద్రాబాదు యెంతమంది రావాలి? మా గ్రామంనుండే ఒక బస్సు తేవచ్చాయని యెంతో సంతోషంతో పాల్గొంటానంటున్నారు.

బందరు తా॥ నుండి ఆరు బస్సులు

పెడన, జూలై 24

కృష్ణాజిల్లా బందరు తాలూకానుండి హైదరాబాదు భూసంస్కరణల ప్రదర్శనకు యీనెల 25 వ తేదీ సాయంత్రం 2 బస్సులు బయలుదేరుతాయి.

శ్రీకాకుళంనుండి గిరిజన స్త్రీలతో బస్సు

విజయనగరం, జూలై 24

హైద్రాబాదు ప్రదర్శనలో పాల్గొనేందుకు శ్రీకాకుళంనుండి గిరిజన స్త్రీలు, వ్యవసాయ కార్మికులు, రైతులతో ఒక బస్సు నిన్న బయలుదేరింది.

ఈ బస్సులో పాతపట్నం. పెళ్ళకి, సరసన్నపేట తాలూకాలకు చెందిన యువజనులు కూడా వున్నారు.

రేపు మరో బస్సు

పార్వతీపురం, సాలూరు, విజయనగరం, పీలుపుపల్లి, గజపతి నగరం తాలూకాలకు చెందిన వారితో మరొక బస్సు నేడు బయలుదేరుతుంది.

ఈ బస్సులోకూడా గిరిజనులు, హరిజనులు, విద్యార్థులు, యువకులు, మేధావులు బయలుదేరుతున్నారు.

మొదటిబస్సు శ్రీ యుతులు దారపు గోవిందరావులు, కూన కృష్ణమూర్తి, అప్పాయినాయుడు, మొకర అప్పారావు, డి. వి. సత్యనారాయణ నాయకత్వాన బయలుదేరింది. (వి. వి.)

రేడియో

బుధవారం జూలై 26

శక 1894 శ్రావణ 4

విజయవాడ

357.1 మీ. (840 కిలో సై.).

ఉదయం: 5.55 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు: 6.02 అం. వా: 6.04 భక్తిరంజని: 6.40 సూక్తి ముక్తావళి: 6.45 పాలింపనులు: 6.55 ప్రబోధ గేయాలు: 7.02 అం. వా: 7.04 కార్యక్రమ విశేషాలు: 7.05 తె. వా: 7.15 క్లారినెట్: 7.45 హిందీపాఠము. 8.00 హిం. వా: 8.10 అం. వా: 8.20 హై. వలె: 9.00 హిం. వా: 9.02 అం. వా: 9.04 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు: 12.05 క్లారినెట్. 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమం: 1.10 వనిత పంచులు: 1.20 చిత్రతరంగిణి: 1.30 హై. వలె: 1.59 వాతావరణసూచన: 2.00 అం. వా: 2.10 చిత్రతరంగిణి: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 జి. తె సుబ్రహ్మణ్యం: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 లలిత సంగీతం: 6.25 వ్యవసాయదాదులకు: 6.30 మధురవన్ హిందీలో కార్యక్రమం. 6.45 వెలుగుబాట: 6.55 కబుర్లు: 7.02 అం. వా: 7.04 కార్యక్రమ విశేషాలు: 7.05 తె. వా: 7.15 సంబరీనులు: 7.45 హద్దులు.నాటిక: 8.15 యువభారతి: 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 స్పాట్‌లైట్: 9.30 జాతీయ కార్యక్రమం: 9.45 సుబ్బ సంగీత్: 10.00 జి. తె. సుబ్రహ్మణ్యం: 10.30 సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం: 6.02 అం. వా: 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ: 6.10 భక్తిరంజని: 6.40 సూక్తి ముక్తావళి: 6.45 వాద్యగోష్ఠి: 6.55 పాడి పంటలు: 7.02 అం. వా: 7.04 కార్యక్రమ వివరణ: 7.05 తె.వా: 7.15 వయొలిన్: 7.45 వాద్యసంగీతం: 8.00 హిం. వా: 8.10 అం. వా: 8.20 వి. లక్ష్మి: 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలకు: 12.05 వి. లక్ష్మి: 12.20 హిందీ పాఠము: 12.30 తె. వా: 12.40 కార్మికుల కార్యక్రమం: 1.10 చిత్రసీమ: 1.30 మహిళా సమాజం శ్రీలు కార్యక్రమం: 1.59 వాతావరణ సూచన: 2.00 అం. వా: 2.10 ప్రసార సమాప్తి.

రోడ్ల నిర్మాణంలో నిధులు దుర్వినియోగం: రాజమండ్రి మున్సిపాల్టీలో

రాజమండ్రి, జూలై 24

రాజమండ్రి మున్సిపాల్టీ నిధులు పలు విధాలుగా దుర్వినియోగం

విశాలాంధ్ర

1972 జూలై 25 మంగళవారం

సంక్షేమనిధి వ్యవహారాలు

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి వ్యవహారాలపై తిరిగి రాష్ట్ర శాసనసభలో మొన్న చర్చ జరిగింది.

మాజీ గౌరవ కార్యదర్శిగా పని చేసిన శ్రీ ఠాకూర్ హరిప్రసాద్ పుణ్యమా అంటూ బజారున పడ్డ యీ సంస్థ కార్యకలాపాలు పదే పదే ప్రతిసారీ శాసనసభలో చర్చించవలసి రావటం యిటు ప్రభుత్వానికి గాని, అటు ఆ సంస్థకుగాని గౌరవప్రతిష్ఠలు చేకూర్చే విషయం కాదని బాధ్యులైన వారికి తెలియనిది గాదు.

సంక్షేమనిధి ధనం పెద్ద ఎత్తున దుర్వినియోగం కావడం, దానికి సంబంధించి సమగ్ర దర్యాప్తు జరిపిన అనంతరం ఠాకూర్‌ను పోలీసులు అరెస్టు చేయడం మొదలైన చరిత్ర అంతా తెలిసినదే.

కాగా యిప్పటి కీవిషయాలు వెల్లడై దాదాపు ఏడాది కావస్తోంది. అయినా హరిప్రసాద్, తదితరులపై పెట్టిన కేసుల్లో అత్యధికంకోర్టుల్లో ఏకారణంవల్లనైతేనేమి మూల్గుతూ విచారణ ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తుంది. ఏడు కేసుల్లో మేజిస్ట్రేటు కోర్టులో పెట్టిన ఛార్జిషీట్లకు సంబంధించి హరిప్రసాద్ హైకోర్టులో రివిజన్ పిటిషన్‌లు పెట్టుకొన్నందువల్ల విచారణ ప్రారంభం కాలేదని, మరో రెండు కేసుల్లో ప్రస్తుతం విచారణ జరుగుతున్న మేజిస్ట్రేటు కోర్టునుండి వాటిని మార్చాలని పిటిషన్ పెట్టుకొన్నందువల్ల విచారణవాయిదాపడిందనీ హోంమంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడుగారు సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

ఈ కేసుల్లో ప్రాసిక్యూషన్ సాక్షులుగా వున్న ముగ్గురు అధికార్లను తనకులేని అధికారాన్ని పురస్కరించుకొని సంక్షేమ నిధి చైర్మన్ (ఎవరో కాదు. ఆరోగ్యమంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారి) సస్పెండ్ చేసినట్లు, దీనిపై పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ భిన్నాభిప్రాయాన్ని ప్రకటించినట్లు ఎట్టకేలకు మంత్రిగారు అంగీకరించక తప్పలేదు. చైర్మన్ యిచ్చిన సస్పెన్షన్ వుత్తర్వులను ధృవీకరించే లోపునే ఆ అధికారంగల కార్యవర్గాన్ని రద్దుచేసినట్లుకూడా ఆయన చెప్పారు.

సంక్షేమనిధి టిక్కెట్ల అమ్మకాలలో జరిగిన మోసాలకు సంబంధించి పెట్టిన ఒకే రకమైన మూడు కేసులను మేజిస్ట్రేటు కోర్టు కొట్టివేయగా, అందులో రెంటి విషయంలో మాత్రమే మొన్న 13 న పోలీసులు రివిజన్ పిటిషన్లు వేసినట్లు తాజాగా మంత్రి అందించిన సమాచారం వల్ల కొన్ని ప్రశ్నలు వుత్పన్న మవుతాయి.

రివిజన్‌కు వెళ్ళకూడదని నిర్ణయించిన ఆ మూడవ కేసులో హరిప్రసాద్‌తో పాటు బొంబాయికి చెందిన డాక్టర్ ఫిరామల్ అనే మోతుబరి వ్యక్తికూడా ఒక నిందితుడు.

అడ్వొకేటు జనరల్ అభిప్రాయం మేరకు ఏ ఆధారాలున్నాయని ప్రభుత్వంచివరి నిమిషాన రెండుకేసుల్లా హడావుడిగా రివిజన్‌కివెళ్ళాలని నిర్ణయించిందో, అది యీ కేసుకుకూడా ఎందుకు వర్తించదో శాసనసభకు తెలియ చేయవలసిన కర్తవ్యం ప్రభుత్వానికుంది. ప్రభుత్వం యిందులో విఫలమైతే ఈ విషయంలో నేరుగా అడ్వొకేటు-జనరల్ నుంచే అభిప్రాయం తెలుసుకొనే అధికారం శాసనసభకుంది; ఆమేరకు సభ నిబంధనావళిలో అవకాశ ముంది.

ప్రభుత్వానికి సంబంధించినంత వరకు అడ్వొకేటు- జనరల్ అభిప్రాయం చివరిమాట కావచ్చు; ఆవిషయంలో సభను ఒప్పించగలగాలి.

ఈ సందర్భంగా మరో ప్రశ్నకు మంత్రి గారు సమాధానం చెప్పవలసివుంది. సంక్షేమనిధి నిబంధనావళి ప్రకారం దాని ఆర్థిక వ్యవహారాలలో కార్యవర్గానిదే పూర్తి అధికారం. ఇది రద్దయిన యీ ఆరు నెలల కాలంలో సంక్షేమ నిధి పేరిట జరుగుతున్న వ్యయానికి బాధ్యులెవరు? నిధులను మంజూరు చేసిందెవరు? ఎంత వ్యయమైంది?

హరిప్రసాద్‌గారి హయాంలో దుర్వినియోగం అయినట్లు చెప్పబడుతున్న దాదాపు 5 లక్షల రూపాయల సంక్షేమనిధి మొత్తాన్ని రాబట్టుకోడానికి ఆ సంస్థ చైర్మన్‌గానీ, ప్రభుత్వంగానీ యింతవరకు ఎందుకనిసివిల్ దావా వేయలేదన్నది యీ సందర్భంలో ఎదురయే మరో ప్రధానమైన ప్రశ్న.

"లేని" అధికారాన్ని పురస్కరించుకొని సంక్షేమనిధిఅధికార్లను బర్తరఫ్ చేస్తూ 'తుగ్లక్' ఫర్మానాలను జారీచేసే "గౌరవ" చూపిన చైర్మన్, ఆ సంస్థపట తనకున్న బాధ్యతల నిర్వహణవిషయం వచ్చేసరికి నిశ్చేష్టుడవడం యాదృచ్ఛికమా?

పనిభారంవల్ల యిప్పటికే సతమతమవుతున్న మామూలు కోర్టుల్లో యీ కేసులు విచారణజరిగితే జాప్యంతప్పదనీ అందుకని వీటికై ప్రత్యేక న్యాయస్థానాలు అవసరమని డి.ఐ.జి చేసిన అభ్యర్థనను నిధులులేవనేసాకుతో యిదివరలో ప్రభుత్వం త్రోసిపుచ్చింది.

తర్వాత జరుగుతున్న తతంగమంతాచూస్తుంటే ఈ విషయంలో ప్రభుత్వం ఖచ్చితంగా వ్యవహరించటానికిఅడ్డువచ్చేది నిధుల కొరత కాదనీ, లోపించిందల్లా "ఉద్దేశ్యమేననే" స్పష్టం కావటం లేదా?

గ్రామోద్యోగులు అచ్చు రశీదులు యిచ్చి పన్నులు వసూలు చేయాలి

ప్రదేశ్ రైతు సంఘ కార్యదర్శి శ్రీపూలసుబ్బయ్య డిమాండ్

మార్కాపురం, జూలై 24.

అచ్చు రశీదులు యివ్వనిదే గ్రామోద్యోగులు పన్నులు వసూళ్ళు చేయరాదని, అచ్చు రశీదు లేనిదే పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ కార్యదర్శి శ్రీ పూల సుబ్బయ్య ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో యింకా యిలా వుంది

రాష్ట్రంలో చాలా జిల్లాలలో గ్రామోద్యోగులు ప్రభుత్వం నిర్ణయించిన అచ్చు రశీదుల నివ్వక పన్ను, లోన్సు వసూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేయడం చట్ట వ్యతిరేకం. అచ్చు రశీదులు యివ్వనిదే పన్నులు వసూలు చేయరాదు.

ప్రతి సంవత్సరం పన్ను వసూలుచేసే ముందు, తాలూకా తహశీలుదారు ఆ యా తాలూకాలలోని గ్రామోద్యోగులకు కిస్తీబంది తాకీదు జారీచేస్తాడు.

ఈ కిస్తీబంది మేరకు గ్రామమునకలు గాని, క్రెయిన్ ఆఫీసరుగాని, పన్ను వసూలు చేయుటకు ముందు మొత్తానికి అచ్చు రశీదులు, అసాములకు తప్పకుండాఇవ్వాలి.

రైతుల పన్నుకు అచ్చు రశీదులు యివ్వలేదని, ఏవైనా ఫిర్యాదులు వచ్చిన గాని, చిత్తు కాగితం పై రశీదులు యిచ్చినట్లు ఆచూకీ తెలిసిన గాని, అట్టి గ్రామమునసబుపైన, క్రైస్ ఆఫీసరు పైన, తగు కఠినదర్యా తీసుకోబడుతుంది.

ఈ కిస్తీబంది తాఖీదు గవర్నమెంటు ఆదేశం ప్రకారం, రెవెన్యూఅధికారుల వుత్తర్వుల మేరకు జారీ చేయబడింది.

ఇటీవల నేను అనంతపురం, కర్నూలు, కడప, ఒంగోలు, నెల్లూరు జిల్లాలలో పర్యటించాను. ఆ పందర్భంలో చాలా చోట్ల రైతులకు గ్రామోద్యోగులవన్నువసూళ్ళకు, అప్పులవసూళ్ళకు అచ్చు రశీదులు యివ్వడంలేదని, చిత్తు కాగితాలపైననే రశీదులు యిస్తూ వున్నారని ఫిర్యాదులు చేశారు. ఈ పద్ధతిని గ్రామోద్యోగులు కొనసాగించుట వలన రైతులు వాస్తవంగా యివ్వవలసిన పన్నుకంటే, యెక్కువగా వసూలు చేస్తున్నారని రూఢిగా తెలుస్తూ వున్నది. కాన రైతాంగం అప్రమత్తతతో, అచ్చు రశీదులు యివ్వని గ్రామోద్యోగులపైన తహశీలుదారుకు రిపోర్టు చెయ్యాలి. మీరు తహశీలుదారుకు పంపే అర్జీ ప్రతిని ఆయా జిల్లా, తాలూకా రైతుసంఘాలకు పంపండి.

ప్రదేశ్ రైతుసంఘం ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి, అట్టి వారిపై తర్యతీసుకొనేటట్లు పోరాడుతాం ఎవరైనా దౌర్జన్యంగా, అచ్చు రశీదులు యివ్వక జప్తు చేస్తే, అట్టి అక్రమ జప్తును వ్యతిరేకింపవలసినదిగా కోరుచున్నాను.

వి.ఎల్. డబ్ల్యు;గ్రామ సేవికల సంఘ

ప్రధాన కార్యదర్శి ప్రకటన

భద్రాచలం, జూలై 24

రాష్ట్ర వి. ఎల్. డబ్ల్యులు, గ్రామ సేవికల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అనంత రాములు ఈ కింది ప్రకటన చేస్తున్నారు.

వి. ఎల్. డబ్ల్యులకు, గ్రామ సేవికలకు కొత్త సెలెక్షన్‌గ్రేడ్, పదవులు ఇవ్వరాదని పంచాయితీరాజ్‌శాఖ జారీచేసిన ఉత్తర్వులకు నిరసన తెలియజేస్తున్నాను. పేకమిటీ నిపార్సుల మేరకు అందరు ఉద్యోగులకు పై సెలెక్షన్ గ్రేడ్‌లూ, పదవులూ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయానికిది విరుద్ధం.

ఆర్థికశాఖ అనాలోచితంగా చేసిన సూచనలను పంచాయతీరాజ్‌శాఖ అమలుపరచడానికి ప్రయత్నించడం విచ్ఛిన్నకరమైన విషయం. మైప్రభుత్వ నిర్ణయంవల్ల 900 మందికి రావలసిన సెలెక్షన్ గ్రేడ్‌లు అపరిక్షణంలో చేయజారి పోయాయి

15 శాతం సెలెక్షన్ పదవులను ఇతర ప్రభుత్వోద్యోగులలోనూ వీరికికూడా ఇవ్వాలన్న నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనిసత్యంగా ఉద్యోగుల ప్రత్యక్ష చర్యలకు పూనుకోవడమే కాకుండా, చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోడానికి సిద్ధపడతారని హెచ్చరిస్తున్నాను. ఇందుకుగాను తగు నిర్ణయాలు తీసుకోనేందుకు వారు నాగార్జున సాగర్ దగ్గర విజయపురిలో సమావేశం కానున్నారు

పోలీసు, తదితర అనేక శాఖలలో పని చేసే ఇతర ప్రభుత్వోద్యోగు లందరికీ అడ్వాన్సు ఇంక్రిమెంట్లు ఇవ్వడానికి అడ్డురాని ఆర్థిక కారణాలు, ఇప్పుడు అడ్డు వచ్చాయనడం హాస్యాస్పదం.

వ్యవసాయశాఖలోనూ ఉన్నత శిక్షణ, డిప్లొమాలు పొందినవారికి సైతం పై సౌకర్యాలయినా చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం, గతంలో వీరు నిరాహార దీక్ష జరిగినప్పుడు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని భగ్నపరుస్తాంది.

తరచు ఈ శాఖ కార్యదర్శులు మారుతూండడమే ఈ గందరగోళానికి, కొత్త సమస్యలు ఉత్పన్నం కావడానికి, సమస్యలు పరిష్కారం గాకపోవడానికి కారణం.

ఖమ్మం ఆస్పత్రి సూపర్నెంటు కార్మిక వ్యతిరేక చర్యలు

ఖమ్మం, జూలై 24

ఖమ్మం ఆస్పత్రి సూపర్నెంటు శ్రీ సి. ఆర్.సుందరం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలకు నిరసనగా గత రెండు రోజులుగా ఆస్పత్రి ఉద్యోగులు నిరసన ప్రదర్శనలు జరుపుతున్నారు. దీన్ని సహించలేని సూపర్నెంటు కార్మికులలో భీకరాంతకలిగించాలనే దుష్ట తలంపుతో రాత్రంతా తన డ్యూటీని నెరవేర్చి ఉదయమే నిరసన ప్రదర్శనలో పాల్గొని తనకు రావాల్సిన బకాయిలనుగురించి, సర్వీస్ బుక్కును గురించి అడగడానికి వెళ్ళిన వార్డుబాయ్ శ్రీ ఆర్. లింగంపై మండిపడి, తన నోటికి వచ్చినట్టుగా దూషించి పైగా తననే కొట్టడానికి వచ్చాడని తప్పుడు రిపోర్టు పెలిఫోనుద్వారా పోలీసుస్టేషన్‌కు చేసి, పోలీసులకు ఎట్టించాడు. ఈ కార్మికుని అన్యాయంగా పోలీసులకు పట్టించి దెబ్బలుకొట్టినవిషయం తెలియగానే యూనియన్ నాయకులువెళ్ళి సూపర్నెంటును అడిగినప్పటికి అతనుచేసిన నేరమేమిటో చెప్పలేదు.

తదుపరి పోలీసు యస్. పి. వద్దకువెళ్ళి పరిస్థితినంతా చెప్పగా, అరెస్టుచేసిన కార్మికుని జామీనుపైన విడుదల చేయించారు.

ఆస్పత్రి సూపర్నెంటు కార్మికులపట్ల అనుసరిస్తున్న అక్రమ పద్ధతులను యూనియన్ అధ్యక్షులు శ్రీ జాన్‌మహమ్మద్ నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం జిల్లా కలెక్టరు వద్దకు వెళ్ళి వివరించింది. కొద్దిరోజుల్లోనే సంయుక్త సమావేశాన్ని జరిపించి, వివాదాలను పరిష్కరించే ప్రయత్నం చేస్తానని కలెక్టర్ హామీ యిచ్చారు.

సూపర్నెంటు అక్రమపద్ధతులకు గురైన వార్డుబాయ్ ఆర్. లింగం ఇటీవలనే నికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి నుంచి బదిలీ అయి ఇప్పటికి వచ్చాడు ఇతనికి రావాల్సిన బకాయీ కాని, సర్వీసు పుస్తకం కాని ఇంతవరకు రాలేదు. ఈ విషయం అడగడానికి వెళ్ళినందుకే యీ కార్మికుని వట్ట పై విధంగా ప్రవర్తించారు.

లోగ సూపర్నెంటు యూనియన్ పట్ల వ్యతిరేకంగా అనేక చర్యలు జరిపి, పోటీ యూనియన్‌ను ప్రోత్సహిస్తూ, యూనియన్ నాయకులందరినీ ఇప్పటినుంచి బదిలీ చేయించాడు. ఇటీవలనే యూనియన్ కార్యదర్శి శ్రీ మోహన్‌రావును బదిలీ చేయించినందుకే కార్మికులు నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు.

యూనియన్ నాయకులందరినీ బదిలీ చేసినప్పటికీ కార్మికులంతా ఐక్యంగా వుంటూ, ఆస్పత్రి అధికార్లు గావించే అక్రమ పద్ధతులను ధైర్యంగా ఐక్యతతో ఎదుర్కొంటున్నారు ఎంత మంది నాయకులను బదిలీచేసినప్పటికీ సూపర్నెంటు యూనియన్‌ను విచ్ఛిన్నం చేయలేక పోతున్నాడు.

అడుసుమిల్లి పరపతి సంఘ డైరెక్టర్ల ఎన్నిక

పరుచూరు, జూలై 24

ఒంగోలుజిల్లా చీరాల తాలూకా పరుచూరు సమితి ఏరియాలో వున్న అడుసుమల్లి గ్రామంలోని కోఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు జరిగినవి

ఈ క్రింది వారు సొసైటీకి డైరెక్టర్లుగా ఎన్నికైనారు. (1) శ్రీ ముప్పాళ్ళ వీరయ్య, (2) శ్రీ ముప్పాళ్ళ వెంకటేశ్వర్లు, (3) శ్రీ కొరిటాల సత్యనారాయణ. (4) తన్నీరుబాబారి (5) శ్రీ చుండూరి వెంకటేశ్వర్లు (6) శ్రీ ఓట్ల వెంకయ్య (7) శ్రీ లూతరు.

మొత్తం తొమ్మిదిమంది డైరెక్టర్లకు గాను యిద్దరి నామినేషన్లు సక్రమంగాలేని కారణాన స్క్రూటినీలో యెన్నికల అధికారి తిరస్కరించినారు. అనంతరం సొసైటీ ప్రసిడెంట్ యెన్నిక నిమిత్తం గత నెల 28 వ తేదీన డైరెక్టర్ల సమావేశం యేర్పాటు చేయబడినది. కోరం కానందున ప్రసిడెంట్ యెన్నిక వాయిదా పడినది.

తోడేటి మల్లయ్య మృతికి సంతాపం

మానుకోట, జూలై 23

వరంగల్ జిల్లా మానుకోట తాలూకా తొర్రసముద్రం వాస్తవ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్త శ్రీ తోడేటి మల్లయ్య కొద్దిరోజుల క్రితం మృతి చెందారు.

వీరిమృతికి తాలూకా కమ్యూనిస్టు సమితి తరపున శ్రీయం. వెంకట సుబ్బు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం ఎజెన్సీ శ్రీధర్మారావు లాలయ్య జోహార్లు అర్పించారు.

శ్రీ మల్లయ్య 1947 నుండి కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించిన అన్ని పోరాటాల్లోనూ పాల్గొన్నారు. జైలు జీవితం అనుభవించారు.

వీరు ఆర్థిక ఇబ్బందులనుండి తట్టుకోక ఆత్మహత్య చేసుకున్నట్లు భావింప ఇడుతూ వుంది శ్రీ ధర్మారావులాలయ్య. తాలూకా రైతుసంఘ కోశాధికారి శ్రీ ఉల్లి దివాకరా వారి మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు.

గిరిజనాభివృద్ధికి నూతన పథకం

రాష్ట్ర మంత్రుల సమావేశంచే

న్యూఢిల్లీ, జూలై 23

దేశంలో గిరిజనాభివృద్ధికై నేడిక్కడ జరిగిన వెనుకబడిన తరగతుల సంక్షేమ కాబిన రాష్ట్ర మంత్రుల సమావేశం నూతన పథకాన్ని ఆమోదించింది.

గిరిజన ప్రాంతాలలో కార్పొరేషన్ల అభివృద్ధి కార్యక్రమాలలో గిరిజనులకు తగిన పాత్ర ఇవ్వడం మొదలైన లక్ష్యాల సాధనకు ఆ పథకం ఉద్దేశింపబడింది.

అస్పృశ్యతను ఇంకా పాటించే ఘటనలపై విచారణ జరపాలని సమావేశం సిఫార్సు చేసింది. కేంద్ర విద్యామంత్రి నూరుల్ హసన్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

బంగ్లా ఇండోనీషియా సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 23

భారత ఉపఖండంలో శాంతికి నిమ్మళ ఒప్పందం దోహదంచేస్తుందని గత రాత్రి జకార్తాలో విడుదల అయిన బంగ్లాదేశ్ ఇండోనీషియా సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

బంగ్లా విదేశాంగమంత్రి సమద్ ఇండోనీషియా పర్యటన ముగింపు సందర్భంగా ఆ ప్రకటన వెలువడింది.

సెప్టెంబర్ మొదటివారంలో ఇండోనీషియా విదేశాంగమంత్రి ఆదంమాలిక్ బంగ్లాదేశ్‌లో పర్యటిస్తారని ఆ ప్రకటన తెలిపింది.

రెండు దేశాలమధ్య సన్నిహిత సంబంధాలున్నాయనీ విభేదాలేమీ లేవనీ అబ్దుస్ సమద్ జకార్తా విమానాశ్రయంలో అన్నారు

ధార్, పాయ్‌ల టెలివిజన్ ఇంటర్వ్యూ

న్యూఢిల్లీ, జూలై 23

ప్రణాళికలు విజయవంతం కావాలంటే అవి జిల్లా, రాష్ట్ర స్థాయిలనుండే ప్రారంభం కావాలని నూతన ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడిక్కడ అన్నారు.

ఢిల్లీ టెలివిజన్‌కు ఆయన ఇంటర్వ్యూ యిచ్చారు.

"ప్రణాళిక అనేది కేవలం కేంద్రం కర్తవ్యం అనుకుంటే దానికి అర్థంలేదు. ప్రణాళికకై కోర్కె, అభివృద్ధికై కాంక్ష పునాది నుండి ప్రారంభం కావాలి" అన్నారు.

వివిధయు సరకుల రవాణా పద్ధతిని మెరుగుచేసి వాటిధరలు తగ్గించడం రైల్వేల తక్షణ కర్తవ్యమని నూతన రైల్వేమంత్రి శ్రీ టి. ఎ పాయ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు.

సోవియట్ యూనియన్ తర్వాత ఒకే అధికారం క్రింద ఉన్న పెద్ద రైల్వేలు గల దేశంలో ఆర్థిక వ్యవస్థను మెరుగు పరచేందుకు రైల్వేల పాత్ర ఏంటో ఉందని శ్రీ పాయ్ అన్నారు.

ప్రణాళికా విధానం గురించి తనకు "ప్రత్యేకమైన జ్ఞానం" ఏమీలేదని శ్రీ ధార్ చెప్పారు.

గతంలో ప్రణాళికా మంత్రిగా ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యాన్ని ఆయన ప్రశంసించారు. ఢిల్లీ టెలివిజన్‌కు చెందిన శ్రీ శివ వర్మ ఇంటర్వ్యూలను నిర్వహించారు.

కనీస వేతనాలపై మంత్రి అవాస్తవ ప్రకటన

చేనేత కార్మికసంఘ నాయకుని విమర్శ

మంగళగిరి, జూలై 24

చేనేత కార్మికుల కనీసవేతనాలు అమలు జరుగుతున్నాయని శాసన సభలో మంత్రి చేసిన ప్రకటన అవాస్తవమని, ఈ చట్టం మంగళగిరిలో అమలుపరచటం లేదని చట్టం చేనేత కార్మికసంఘ కార్యదర్శి శ్రీ చిమ్మిన నాగభూషణం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆ ప్రకటనలో ఇంకా యిలా వుంది:

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ యం. నాగిరెడ్డి ప్రశ్నకు చేనేత శాఖామంత్రి శ్రీ రాజారామ్ సమాధానం చెబుతూ చేనేత కార్మికుల కనీస వేతనాలు సంతృప్తికరంగా నిర్ణయించబడిన వనీ, ఈ చట్టం 1972 మార్చినుంచి అమలులో వున్నదని శాసనసభలో తెలియ చేశారు

మంత్రి గత మార్చినుంచి అమలులో వున్నదని చెబుతున్న చేనేత కార్మికుల కనీస వేతనాల చట్టం, రాష్ట్రంలోని ఏ ఒక్క చేనేత కేంద్రంలోను అమలు జరగటంలేదు. మంగళగిరి, చీరాల, భట్టిప్రోలు, తెనాలి, పెడన, పెద్దాపురం. మొదలైన చేనేత సెంటర్లలో కనీస వేతనాలచట్టం అమలు జరగటంలేదు ప్రధాన చేనేత కేంద్రాలలోనే అమలు జరగనప్పుడు: ఈ చట్టం యిక ఎక్కడ అమలు జరుగుచున్నదో సామాన్య చేనేత కార్మికుడు అర్థం చేసుకొనలేక పోతున్నాడు.

చేనేత కార్మికుల కనీస వేతనాల చట్టాన్ని రాష్ట్రంలోనిమాస్టర్ వీవర్స్‌గాని, చేనేత సహకార సంఘాలుగాని. అబరుకు రాష్ట్ర చేనేత సహకార సంఘం అధ్యక్షుడైన నడుస్తున్న మంగళగిరిలోని హాండ్‌లూమ్ డెవలప్‌మెంటు సెంటరులోగాని అమలు జరపటం లేదు ఈచట్టాన్ని మాస్టర్‌వీవర్సు గుర్తించినట్టుకూడాలేదు

చట్టం చేసినంత మాత్రాన దానంతట అదే అమలుజరుగుతుందని మంత్రి భావించటాన్ని సామాన్య ప్రజలు అర్థం చేసుకొనలేకుండా వున్నారు. పెరిగిన జీవితావసరాలను దృష్టిలో పెట్టుకొని చూచినప్పుడు చేనేత కార్మికుల కనీస వేతనాల చట్టం కళ్ళ నీళ్ళ తుడువుగానే వుంది. కాని చేనేత కార్మికుల అవసరాలు తీర్చగలిగిన స్థితిలో లేదు. అయినా గుడ్డిలో మెల్లగా భావించి చేనేత కార్మికులు చట్టాన్ని ఆహ్వానించుతున్నారు.

లేబరు ఆఫీసుగాని, ఏయితర కార్మిక చట్టాలుగాని యింతవరకు చేనేత పరిశ్రమలో అమలు జరపని ప్రభుత్వం, కనీస వేతనాల చట్టం అమలు జరగటానికి యింతవరకు ఎటువంటి యంత్రాంగాన్ని నియమించకుండా కనీస వేతనాలచట్టం మార్చి నుండి అమలు జరుగుచున్నదని చెప్పటం మంత్రి హోదాలో వున్నవారికి భావ్యంకాదు.

వెంటనే చట్టం అమలుకు చర్యలు తీసుకోవాలనీ, చట్టి కట్టుతో కార్మికులు కడుపులు నిండవనీ ప్రభుత్వం గుర్తించాలి

(వి. వి)

మంత్రాలకు చింతకాయలు రాల్తాయా?

తిరుపతి, జూలై 24

తిరుమల కొండపైన శ్రీ లక్ష్మీనారాయణ హోమకుండక్రతువు జూన్ 28 నుండి జూలై 10 వ తేదీ వరకు 13 దినాలు జరిగినది. దినానికి ప్రతి హోమకుండమున ఒక్క డబ్బానెయ్యి హోమమునకై వాడబడినది. 64 హోమకుండము 13 దినాలు జరుపబడ్డాయి.

ఈ యజ్ఞము సందర్భమున నిర్వాహకులైన శ్రీ త్రిదండి లక్ష్మీనారాయణ రామానుజ జియ్యర్ గారికి ధన, కనక, వస్తు, వస్త్ర రూపాలలో సుమారు డ. 2 కోట్లు అందినట్లు అంచనా.

అందు దాదాపు కోటి రూపాయిల వరకు అప్పులు అయినట్లు చెప్పబడుతున్నది.

సకలారిష్ట నివారణకై, లోక కళ్యాణమునకై నిర్వహించబడిన యీ యజ్ఞం అనంతరం ఒక్క చినుకుపడకుండ తిరుపతి చుట్టుపట్ల వివరీతఎండలతో క్రాగేందుకే నీరు దొరకని పరిస్థితి ఏర్పడినది. ఇంత బ్రహ్మాండమైన యజ్ఞ సమాప్తి సందర్భంలో వివరీత వర్షాలు ఆశించిన జనులు భిన్నమైన ప్రకృతిపరిస్థితికి ఆశ్చర్య పోతున్నారు.

పెద్దాపురంలో మున్సిపాలిటీ స్థలాల అక్రమ ఆక్రమణలు

పెద్దాపురం, జూలై 24

పెద్దాపురంలో మునిసిపాలిటీ స్థలాలను విచ్చలవిడిగా ఆక్రమించడం జరుగుతోంది. చివరకు నివేశన స్థలాలు, కాలవగట్లు, శ్మశానాలనుసైతం ఆక్రమించడం జరుగుతోంది.

ఒక శ్రీ కౌన్సిలర్ భర్త ముమ్మన రాయులు పుడుపులు మసుగుదొడ్లిగా ఉపయోగిస్తున్న అరఎకరం స్థలాన్ని అక్రమించాడు.

ఈ విషయమై మున్సిపల్ చైర్మన్‌కు, కమీషనర్లకు తెలియజేసినప్పటికి అతనిపై ఎటువంటి చర్యా తీసుకోలేదు. కారణం, త్వరలో రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆక్రమణదారులను ఏమీ అనటంలేదని తెలుస్తోంది ఈ విషయంలో వెంటనే కలెక్టరు కలుగజేసుకోవాలని స్థానికప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సీలింగు ఫాన్ మాయం

విజయనగరం, జూలై 24

విజయనగరం మున్సిపాలిటీకి చెందిన నెల్లిమర్ల లో వున్న వాటర్‌వర్క్సులో ఇంజన్లను చల్లార్చేందుకు అమర్చబడిన సీలింగ్ ఫాన్ గల్లంతయినట్లు తెలుస్తోంది.

అక్కడి వారిని ఒప్పించి మున్సిపల్ ఇంజినీర్ ఆ ఫాను తన ఇంటికి తెచ్చుకున్నట్టు కొందరు కౌన్సిలర్లు అంటున్నారు.

దీనిపై విచారణజరిపి చర్య తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

బకింగ్ హామ్ కాలువ మరమ్మత్తు చేయాలి

కాలువబోటు యజమానుల సంఘ మహాసభ డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

నెల్లూరు, జూలై 24

బకింగ్‌హామ్ కాలువ రిపేరీకు రు. 50 లక్షలు కేటాయించి తమిళనాడు రాష్ట్ర సరిహద్దునుండి మరమ్మతు ప్రారంభించాలనీ, యీ కార్యక్రమం ప్రభుత్వమే నేరుగా నిర్వహించాలని బకింగ్‌హామ్ కాలువ బోటు యజమానుల సంఘ మహాసభ ప్రభుత్వాన్ని కోరింది.

బకింగ్‌హామ్ కాలువ బోటు యజమానుల సంఘ మహాసభ జూలై 15 వ తేదీ నెల్లూరు తాలూకా ఈపూరు, వెంకన్న పాలెంలో జరిగింది. శ్రీ చెంచింగారి నరసింహం అధ్యక్షత వహించారు.

జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ జి. ఎ. పద్మనాభయ్య ప్రసంగిస్తూ మన రాష్ట్రంలో అతి పెద్దదీ, అతి ముఖ్యమైన నీటి రవాణా సౌకర్యం గల బకింగ్‌హామ్ కాలువ విషయంలో మన ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు.

ఇందువలన కాలువ పూడి పోయి ప్రమాదం, పడవలపైన సరకుల రవాణా స్తంభించిపోయి పరిస్థితి తద్వారా ఈ వ్యాపారం, ఈ పరిశ్రమ క్షీణించి దీనిపై ఆధారపడిన వేలాది కుటుంబాలవారు నిరుద్యోగులయ్యే ప్రమాదం ఏర్పడుతున్నదని అన్నారు.

జిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ యం. శంకరయ్య ప్రసంగిస్తూ అనాదిగావున్న, ఈ రవాణా సౌకర్యాన్ని అతి ప్రమాదపరిస్థితులలోనికి తీసుకొని వచ్చిన ప్రభుత్వాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. స్వాతంత్ర్యానంతరం అన్నివిధాలా రవాణా సౌకర్యాలు పెంచుకోవలసిందిపోయి, వున్నవానినే క్షీణింపచేస్తున్నారని అన్నారు. ఈ కాలువ విరహణ నష్టదాయకంగావుందని ప్రభుత్వం చెబుతూనేవుంది గాని అందుకు అసలు కారణాన్ని పరిశీలించడం లేదని ఆయన పేర్కొన్నారు.

తర్వాత నెల్లూరుపట్టణకమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి. గోపాలరావు ప్రసంగిస్తూ బకింగ్‌హామ్ కాలువ మరమ్మతు అవసరాన్ని గురించి పేర్కొన్నారు. నెల్లూరు పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యం. రామచంద్రయ్య మాట్లాడుతూ సంఘాన్ని బలపరచుకోవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

కార్యవర్గ ఎన్నిక

గౌరవాధ్యక్షులుగా శ్రీ పి. గోపాలరావు, అధ్యక్షులుగా శ్రీ జి. ఎ పద్మనాభయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ అవల మునస్వామి శ్రీ దండు పార్వతయ్య, కార్యదర్శిగా శ్రీ మేకల నరసింహం, సహాయ కార్యదర్శిగా శ్రీ వలసంగారి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా శ్రీ చెంచింగారి నరసింహం ఎన్నికైనారు.

తీర్మానాలు

వెంటనే స్వర్ణముఖి, అండ్లేరు, కృష్ణపట్టణం లాకులను రిపేరు చేయాలనీ, నియ్యం రవాణా కూడా కాలువపై అనుమతించాలని, ఈ విషయంపై ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళాలని మహాసభ నిర్ణయించింది.

సిర్పూర్ లారీ ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి తీవ్రగాయాలు

సిర్పూర్, జూలై 24

ఆదిలాబాద్‌జిల్లా సిర్పూర్ కాగజ్‌నగర్ పట్టణంలో ఈనెల 8 వ తేదీ లారీ ప్రమాదంలో కాలేజీ విద్యార్థి శ్రీ యం. రామారావు అక్కడికక్కడే మృతి చెందాడు. యింకొకరు శ్రీ రాజయ్య వరంగల్ అనుపత్రికలో ప్రమాదస్థిత

ఆంధోనీపై దాడికి పలువురి ఖండన

తిరువనంతపురం, జూలై 23

త్రివేండ్రంలో పి. సి. సి ప్రధాన కార్యదర్శి ఆంధోనీపై జరిగిన దాడిని వివిధ పార్టీలు, ప్రముఖులు తీవ్రంగా ఖండించారు.

మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్, శ్రీ నంబూద్రిపాద్, రక్షణా మంత్రి శ్రీ గోవిందన్‌నాయర్, పి. సి. సి. అధ్యక్షులు విశ్వనాథన్, వ్యవసాయ మంత్రి శ్రీ పుచుపోత్తమన్, యువజన, విద్యార్థి కాంగ్రెసు నాయకులు ఈ దాడిని నిరసించారు.

చర్చి, నాయర్ సేవా సంఘాలు తమ దాడిని ఇలాగే "కొనసాగిస్తే శ్రీ ఆంధోనీ ఒంటరిగా లేరు. ఈ దారుణమైన దోరణిపై పోరాటానికి ప్రగతిశీల శక్తులన్నీ సమైక్యమవుతాయి" అని శ్రీ ఎ. కె గోపాలన్ త్రివేండ్రంలో అన్నారు.

తిరువల్లలో శ్రీ ఆంధోనీపై దాడిని శ్రీ నంబూద్రిపాద్ ఖండించారు. అయితే కాలేజీల సమస్యపై అసలు "సంపూర్ణ వాస్తవానికిముస్లిం లీగ్-యువజనకాంగ్రెస్" మధ్య జరుగుతున్నదనీ, అధికారంలోని సంఘటనలోని పార్టీలన్నీ ప్రేక్షకులు గానే ఉన్నాయని అన్నారు.

ఈ పరిస్థితిపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముస్లిం లీగ్, కేరళ కాంగ్రెస్, నాయర్ సర్వీసు సంఘం, చర్చి, పి. యస్. పి. "కుట్ర" చేశాయన్నారు.

బలరామ్ విజ్ఞప్తి

విద్యారంగంలో స్వార్థపర వర్గాలకు వ్యతిరేకంగా సాగించే పోరాటంలో "ప్రత్యక్షంగా సహకరించడానికేమైనా యిబ్బందులుంటే కనీసం పరోక్షంగైనా సహకరించ వలసిందిగా రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బలరామ్ నేడు తిరువనంతపురంలో మార్క్సిస్టు పార్టీ నాయకులు శ్రీ నంబూద్రిపాద్‌కు విజ్ఞప్తి చేశారు.

శ్రీ నంబూద్రిపాద్ కాదా ప్రకటనకు ఆయన సమాధానమిచ్చారు. గతంలో ఏ పోరాటానికి కూడా మార్క్సిస్టులు ఇన్ని అభ్యంతరాలు చెప్పలేదన్నారు.

మేనేజిమెంట్లకు ప్రభుత్వం లొంగిపోతోందని మొదట నంబూద్రిపాద్ అన్నారు. తర్వాత ఈ పోరాటానికి తమ తోడ్పాటు కావాలంటే రాయాగాన్ని సవరిస్తామని కేంద్రం హామీ యివ్వాలన్నారు. అంతేగాని మేనేజిమెంట్లకు వ్యతిరేకంగా తమ పార్టీ ఎందుకు ఉద్యమం నిర్మించదో ఆయన వివరించి ఎన్నడూ చెప్పలేదు అని శ్రీ బలరామ్ అన్నారు.

మేనేజిమెంట్లకు వ్యతిరేకంగా "సంయుక్తంగానూ, వేరుగానూ" పోరాటం సాగించడానికి మార్క్సిస్టుపార్టీ సిద్ధపడి పోవడమెందుకో ఎవరికీ అర్థంకాదు అని ఆయన అన్నారు.

ప్రదర్శనలు

శ్రీ ఆంథోనీపై దాడికి నిరసనగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు నేటి సాయంత్రం తిరువనంతపురంలో ప్రదర్శన జరిపారు. నాయర్ల సేవాసంఘం, చర్చీలను నిరసిస్తూ వారు నినాదాలిచ్చారు.

కొట్టాయంలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడ నేటిరాత్రి కాగడాల ప్రదర్శన జరిపి ప్రైవేటు కాలేజీ మేనేజిమెంట్లకు వ్యతిరేకంగా నినాదాలిచ్చారు.

విఫలమైన ఎత్తుగడలు

ప్రైవేటు కాలేజీ మేనేజిమెంట్లు, వారి "కైనారీలు" ఎత్తుగడలన్నీ విఫలమవడంతో హింసాకాండకు దిగారని పి. సి. సి కార్యదర్శి శ్రీ ఆంథోనీ నేడు త్రివేండ్రంలో అన్నారు.

"కొట్టాయంలో కేంద్ర కార్యాలయం ఉన్న స్వార్థపర శక్తులు" కేరళను పరిపాలించాలా? లేక అచ్యుతమేనన్ నాయకత్వాన ఉన్న ప్రజాతంత్ర ప్రభుత్వం అధికారంలో ఉండాలా? అన్న విషయం నిర్ణయించుకునే సమయమిదేనన్నారు. తనపై దాడిని బట్టి చర్చి, నాయర్ల సంఘాల నిరాశా నిస్పృహలు" తెలుస్తున్నాయన్నారు.

కోయా ప్రకటన

ఐక్యసంఘటన-కాంగ్రెస్ సంధాన కమిటీ నిర్ణయాలను రాష్ట్రప్రభుత్వం ఉల్లంఘించ లేదని విద్యామంత్రి శ్రీ మహమ్మద్‌కోయా నేడు తిరువనంతపురంలో అన్నారు.

ఆయన ఢిల్లీ నుండి తిరిగి వచ్చారు. ముస్లింలిగ్ అధ్యక్షుడు తంగల్ ప్రకటనను ప్రస్తావిస్తూ సంధాన కమిటీ నిర్ణయాలను మార్చుచేయాలంటే తిరిగి ఆ కమిటీయేనిర్ణయించవలసి వుంటుందన్నారు.

కాలేజీల సమస్య పరిష్కారానికి మేనేజిమెంట్లతో చర్చలు ఎప్పుడైనా సాగించవచ్చునన్నారు.

కేరళ హోంమంత్రి కరుణాకరన్, రెవిన్యూ మంత్రిటేబీజాన్ ప్రస్తుతంన్యూఢిల్లీలోవున్నారు పై ప్రైవేటు కాలేజీల సమస్యపై నేటి రాత్రికి వారొక సూత్రం రూపొందించగలరని తెలుస్తుంది.

కేరళ మంత్రి శ్రీ టి. వి. థామస్ ప్రకటన

తిరువనంతపురం, జూలై 22

విద్యారంగంలోని ప్రతిష్టంభనను తొలగించేందుకు పాలక పార్టీలు "ఎట్టు విడుపు వైఖరిని" అవలంబించాలంటూ ముస్లింలీగ్ అధ్యక్షుడుబఫాకీతంగల్ చేసినప్రకటన కేవలం ఆయన వ్యక్తిగత అభిప్రాయమేనని, అధికార పార్టీల అభిప్రాయం ఎంతమాత్రం కాదని కేరళ పరిశ్రమలమంత్రి శ్రీ టి. వి. థామస్ (కమ్యూనిస్టు) నేడిక్కడ స్పష్టీకరించారు.

ఫీజుల ఏకీకరణ నిర్ణయాన్ని అమలు పరచే విధానంపట్ల అభిప్రాయ భేదాలున్న మాట నిజమే అయితే అంతమాత్రాన ఆ నిర్ణయం పట్లనే అభిప్రాయ భేదాలున్నట్లు అసలు వాస్తవాన్ని వక్రీకరించరాదు అని శ్రీ థామస్ అన్నారు.

కోజికోడ్‌లో శ్రీ తంగల్ ప్రకటన

ఫీజుల ఏకీకరణ విషయమై సంధాన కమిటీ తీసుకున్న నిర్ణయం పట్ల తమ తెలంగాణ భేదాభిప్రాయం లేదని ముస్లిం లీగ్ అధ్యక్షులు శ్రీ బఫాకీ తంగల్ నేడు కోజికోడ్‌లో ప్రకటించారు.

ఆ విషయమై సంధానకమిటీనిర్ణయంతో తానూ, తన పార్టీ కూడా పూర్తిగా ఏకీభవిస్తున్నామనికూడా ఆయన స్పష్టంచేశారు.

పురపాలక సంఘాలలో పెచ్చుపెరిగిన అవినీతి

శాసనసభలో పలువురు సభ్యుల నిశితవిమర్శ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూలై 24

పురపాలక సంఘాలు తమ విధిని సరిగా నిర్వహించడంలేదని, లంచగొండితనం పెరిగిపోతున్నదనీ, ఉపాధ్యాయుల వేతనాలు సకాలంలో యివ్వలేకపోతున్నాయని పలువురు సభ్యులు నేటి శాసనసభలో నిశితంగా విమర్శించారు

మున్సిపల్, ఓడరేవుల పద్దులపై చర్చలో పాల్గొంటూ పైవిధంగా విమర్శించారు.

అంతకుముందు మున్సిపల్‌శాఖా మంత్రి శ్రీ మణిక్‌రావుఓడరేవులకు రు. 84,42,000, మున్సిపల్ నిర్వహణకు రు. 88,88,300 ల పద్దులను ప్రవేశపెట్టారు

కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ పోతిన సన్యాసిరావు చర్చను ప్రారంభిస్తూ విశాఖపట్టణంలో జరుగుతున్న పారిశ్రామికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, మంచినీటి సరఫరాను, పరిశుభ్రతను కాపాడడానికి పురపాలక సంఘం, రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలన్నారు.

పట్టణాభివృద్ధికి గాను కేంద్ర ప్రభుత్వం కూడా కొంత ధనం యివ్వాలని ఆయన అన్నారు.

విశాఖపట్టణంలోని పోర్టుట్రస్టు, ఆయిల్ రిఫైనరీ కంపెనీలు పురపాలక సంఘానికి పన్నులు చెల్లించడం లేదని, ఈ విషయమై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

విశాఖపట్నంలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా పరిశ్రమలకు కావలసిన నీటి కొరకు. త్రాగే నీటి కొరకు సత్వర పథకాలు చేపట్టాలని ఆయన సూచించారు

రహదారులు

విజయవాడ, విశాఖలలో రహదారులు చెప్పనలవికాని దుస్థితిలో ఉన్నాయి సత్వరమే రహదారులను మెరుగు పరచాలని ఆయన కోరారు.

ఆరోగ్యం

మున్సిపాలిటీలు దోమలకు కేంద్రాలుగా రూపొందాయి. ప్రాథమిక ఆరోగ్య సూత్రాలను కూడ అధికారులు పాటించడం లేదని ఆయన అన్నారు.

విద్య

మున్సిపాలిటీల నుంచి విద్యను ప్రభుత్వం తీసుకోవాలి నెల తరబడిగా మున్సిపాలిటీలు ఉపాధ్యాయులకు వేతనాలు చెల్లించడంలేదు. పైగా వారి వేతనాలను జనరల్ ఫండ్స్‌కు మళ్లిస్తున్నారు. ప్రభుత్వం నేరుగా ఉపాధ్యాయులకు వేతనాలు యివ్వాలని ఆయన కోరారు.

టౌన్ ప్లానింగ్

ఈ శాఖవారు అందరికీ ప్లాన్ లేకుండానే గృహనిర్మాణానికి అనుమతిస్తున్నారు. అంతేకాక ఈ శాఖవారు గజం రు. 3 లకు స్థలంకొని, ప్రజలకు రు. 18 లకు అమ్ముతున్నారు. దీనివల్ల సామాన్య ప్రజలకు నిరుపయోగంగా ఉందని ఆయన విమర్శించారు

విశాఖపట్టణం టౌన్ ప్లానింగ్ ట్రస్టును ప్రస్తావిస్తూ ఈ ట్రస్టు ప్రజోపయోగానికి పనికి రాకపోగా భారంగా తయారైందని విమర్శించారు

1969 లో రాష్ట్ర ప్రభుత్వం పురపాలక సంఘాలలో పని చేస్తున్న కార్మికులను 4 వ తరగతి ఉద్యోగులుగా పరిగణిస్తామన్నారు, కాని ఆ విధంగా నేటికి కూడ అమలులోకి రాలేదని ఆయన అన్నారు.

పారిశుద్ధ్య కార్యక్రమాలలో పాల్గొంటున్న మున్సిపల్ కార్మికులకు గృహవసతి కల్పించాలని కోరారు.

పురపాలక సంఘాల కివ్వవలసిన ధనం ప్రభుత్వం సత్వరమే యివ్వకుంటే రాష్ట్రంలో ఉన్న పురపాలక సంఘాలు దోమలకు నిలయంగా తయారవ్వగలవని శ్రీ సన్యాసిరావు అన్నారు.

శ్రీ అప్పరుదొర (కాం) మాట్లాడుతూ ప్రభుత్వ భవనాలపైకూడ పురపాలక సంఘాలు పన్ను వేయడానికి అనుమతించాలని అన్నారు.

పురపాలక సంఘాలలో పనిచేసే వారినే కమిషనర్లగా ప్రమోట్ చేయాలి. ఆర్థిక వనరులు పెంచే విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి వ్యవసాయేతర పన్నులను పురపాలక సంఘాలకివ్వాలని ఆయన కోరారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి (యస్ డి. యస్.) ప్రసంగిస్తూ మున్సిపాలిటీలలో ఒక మైలు దూరంవరకు పేద ప్రజలకు యిళ్ళస్థలాలివ్వనిరాకరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చెప్పే పోషరిజం అర్థం కావడం లేదని అన్నారు.

రాజకీయ కారణాలతో విజయవాడ పురపాలకసంఘాన్ని రద్దుచేశారని ఆరోపించారు.

మున్సిపల్ అధ్యక్ష పదవికి ఎన్నికలు నేరుగా జరగాలని ఆయన కోరారు.

పట్టణ భూముల బదలాయింపులను నిషేధించినదృష్ట్యా పెద్దపెద్దవారిని అదుకోవాలనే దృష్టితోనే పట్టణ ప్రాంతంలో ఉన్న ఇండ్లస్థలాలను ప్రభుత్వం హౌసింగ్ బోర్డుల ద్వారా కొంటున్నదని ఆయన విమర్శించారు.

కింగ్‌కోఠీలోనున్న స్థలాలను హౌసింగ్ బోర్డువారు కొనాలని 1971 మార్చి 31 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీపి వి నరసింహారావు యింట్లో కొందరు సమావేశమై నిర్ణయించారు. ఈ నిర్ణయానికి మూలకారణం విజాం నవాబును కాపాడటమేనని అన్నారు.

ఆ తర్వాత కింగ్ కోఠీలోని భాగస్థలాన్నిరు. 40 లక్షలకు కొంటామని ఈనెల 10 వ తేదీన హౌసింగ్‌బోర్డు నుంచి అధికారికంగా ఉత్తర్వులు వెళ్ళాయి. ఈ విషయమై ఈ నెల 14వ తేదీన ఒప్పందానికి రావడం కూడ జరిగిందని ఆయన అన్నారు.

పైన ఉదహరించిన విషయాలను తమ వర్గ తగినన్ని ఆధారాలున్నాయనీ, నిరూపిస్తామని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు.

కింగ్ కోఠీలోని స్థలాన్ని హౌసింగ్ బోర్డుచే కొనిపించడంలో అంతర్యం నవాబును దాగు పరచడమనికేనని ఆయన నిశితంగా విమర్శించారు.

శ్రీ అసిఫ్ పాషా (కాం) మాట్లాడుతూ పురపాలక సంఘం ఆర్థిక వనరులను పెంచాలని అన్నారు.

విజయవాడకు టౌన్ ప్లానింగ్ ట్రస్టును ఏర్పాటుచేసి కార్పొరేషన్‌గా రూపొందించాలని అయన కోరారు.

శ్రీ డీన్ (కాం) ప్రసంగిస్తూ వినోదం పన్నులో 99 శాతం మున్సిపాలిటీలకు యివ్వాలని అన్నారు.

శ్రీ సి వి. కె రావు (ఇండి) మాట్లాడుతూపురపాలకసంఘాలలోస్వార్థం, అవినీతి అరాచకం ప్రబలి ఉన్నాయని, రాజకీయంగా తమకు అనుకూలంగా లేని పామర్రుకోట, విజయవాడ మున్సిపాలిటీలను ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు

అసమర్థ నాయకత్వం వల్ల మునిసిపాలిటీలు అధ్వాన్నంగా ఉన్నాయి ఈ విషయాలు మంత్రి అసమర్థతను వ్యక్తం చేస్తున్న దృష్ట్యా మంత్రి రాజీనామా యివ్వాలని ఆయన కోరారు.

నేటి చర్చలో శ్రీయుతులు పి. లక్ష్మణ రావు (కాం) వి మల్లికార్జునరావు (కాం), డి. రామారావు, ఎల్లప్ప (కాం) సలాఉద్దీన్ ఒవైసీ (మజ్లిస్,) డా. వి. చక్రధరరావు (ఇండి), జి సోమశేఖర్ (కాం), వై. వెంకటరావు (స్వతంత్ర) కె సత్యనారాయణ (కాం), సయ్యద్ రహమత్ అలీ (కాం), ఎ. వెంకటరెడ్డి (కాం), శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఆర్. పి. ఐ.) పాల్గొన్నారు.

మంత్రి సమాధానం

మున్సిపల్ పద్దులపై జరిగిన చర్చకు మంత్రి శ్రీ మణిక్‌రావు సమాధానమిస్తూ మచిలీపట్నం రేవు అభివృద్ధికి రు. 1 కోటి 80 లక్షల కేటాయింపు జరిగిందని అన్నారు కాని నిర్ణయించిన దరకు పని చేయడానికి వీలు కానందువల్ల కేటాయింపులను పునః పరిశీలించవలసిందిగా కేంద్రానికి వంపడం జరిగిందన్నారు.

కాకినాడ రేవు అభివృద్ధికి రు. 1 కోటిని కేంద్రం కేటాయించదన్నారు.

రాజమండ్రి పట్టణానికి మంచినీటి సరఫరా పథకం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో వుంది వరంగల్ మంచినీటి సరఫరాకు రు. 12 కోట్లు అవసరమవుతుంది. అందులో రు. 6 కోట్లు కేంద్ర ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం రు. 4 కోట్లు, జీవిత భీమా సంస్థ నుంచి రు 2 కోట్లు తీసుకోవడం జరుగుతుందని మంత్రిచెప్పారు

తిరుపతి పట్టణానికి మంచినీటి సరఫరాకు కల్యాణి రిజర్వాయరు 3 యేండ్లలో పూర్తి వుతుంది. జంటనగరాలకు నీటి సరఫరాను మెరుగుపరచడానికి రు. 7 కోట్లు పథకం రూపొందించి కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగిందని ఆయన చెప్పారు.

పురపాలక సంఘాలలోని యంత్రాంగంలో మార్పుచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలోఉంది. పురపాలకసంఘ అధ్యక్షుని ఎన్నికలు నేరుగా జరపాలనే విషయంకూడా ప్రభుత్వ ఆలోచనలో ఉందన్నారు.

జంటనగరాలను అభివృద్ధి చేయడానికి మెట్రో పాలిటన్ నగరాల అభివృద్ధి బోర్డును ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు కూడా ఆయన తెలిపారు.

మున్సిపాలిటీలకు ఉన్నతాధికార కమిటీ నిర్ణయాలను అమలు పరచడానికి రు. 16 కోట్లు వ్యయమవుతుందని, రాష్ట్ర ఆర్థిక వనరులు మెరుగు పడిన తరువాత ఆదరణలో పెట్టుతున్నాయని శ్రీమణిక్‌రావు సమర్థించారు

మున్సిపాలిటీలకు అక్టోబరులో ఎన్నికలు జరగగలవని ఆయన చెప్పారు.

6వగేములో పిషర్ గెలుపు

రెక్‌జవిక్, జూలై 24

అమెరికా గ్రాండ్ మాస్టర్ బాబీ ఫిషర్ గత రాత్రి ప్రపంచ ఛాంపియన్ బోరిస్ స్పాస్కీని 41 వ ఎత్తులో విరమింపుకొనే విధంగాచేసి, ఇక్కడ జరుగుతున్న ప్రపంచ చదరంగం పోటీ 6 వ గేమును గెలుచుకున్నారు.

దీనిలో బాబీ ఫిషర్ ఒక పాయింట్ అధిక్యతను సంపాదించాడు ప్రస్తుతం స్కోరు 3 1/2 - 2 1/2 అయింది.

చైనా టేబుల్‌టెన్నిస్ బృందం ఆస్ట్రేలియా పర్యటన రద్దు

సిడ్నీ, (ఆస్ట్రేలియా) జులై 23

చైనా టేబుల్ టెన్నిస్ బృందం ఆస్ట్రేలియా పర్యటనను రద్దు చేసుకున్నది. తైవాన్ బాస్కెట్‌బాల్ మహిళా బృందం ప్రస్తుతం ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న కారణంగా చైనా బృందం తన పర్యటనను రద్దు చేసుకున్నది.

పర్యటనకు చైనా బృందాన్ని అంగీకరింపచేయటంలో ఆస్ట్రేలియా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ విఫలమైంది.

ఆగస్టు 19 న ఒలింపిక్ క్రీడలు ప్రారంభం

కలకత్తా, జులై 23

మ్యూనిచ్‌లో ఒలింపిక్ క్రీడోత్సవాలు ఆగస్టు 19 నుండి అధికారయుతంగా ప్రారంభమౌతాయనీ ఇంటర్‌నేషనల్ ఒలింపిక్ అసోసియేషన్ అధికారి పత్రిక ఒలింపిక్ విద్యా ద్వారా తెలుస్తున్నది.

ఆగస్టు 29 న ఒలింపిక్ జ్యోతి మ్యూనిచ్ చేరుకుంటుంది. ఆగస్టు 26 వ తేదీన క్రీడల ప్రారంభోత్సవం జరుగుతుంది.

EDUCATIONAL

Andhra University

WALTAIR.

The last date for receipt of applications for admission into B. E.. B. Tech , and B Pharm , Degree Courses in Andhra University Colleges of Engineering Visakhapatnam and A U. Colleges of Science & Technology, Visakhapatnam, has been extended to 29th July, 1972.

Principal,
A. U. College of Engineering,
Resapupalem Post
Visakhapatnam - 13.

Principal,
A. U. Colleges of Science
& Technology,
Visakhapatnam-3.



అమృతాంజనం
చప్పున తగ్గుతుంది!

ఒళ్లునొప్పి, జలుబులు, తలనొప్పి, వేడుకురుపులా వీటిని చప్పున చల్లగా తగ్గించుకోండి. దాదాపు ఉన్నదోసెమీద అమృతాంజనం రాయండి. వెంటనే గుణం ఇస్తుంది. 75 సంవత్సరాల పైగా ఇంటింటి దీపపై వెలుగుకోండి అమృతాంజనం! ఎప్పుడూ ఒక సీసా దగ్గర ఉంచుకోండి. అమృతాంజనం ఆదాచేసే పెద్ద సీసాలలోనూ, చిన్న డబ్బాలలోనూ కూడా దొరుకుతోంది. అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. నొప్పులను, జలుబులను చప్పున చల్లగా తగ్గిస్తుంది.
అమృతాంజన్ లిమిటెడ్

AM 5303

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రోగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశనితో మీ ప్రత్తి, మిరప, కూరగాయలు మరియు వేరుశనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా పండగలదు-దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

పూర్తి వివరాలకు వ్రాయండి
రాలీస్ ఇండియా లిమిటెడ్
సర్టిఫైడ్ అగ్రో కెమికల్స్ డివిజన్
21 రేవలీ స్ట్రీట్, బొంబాయి 1
మద్రాసు కలకత్తా, బెంగళూరులలో సూచనా.

TATA-FISON RALLIS

* మనుష్యులకు మరియు జంతువులకు నిరపాయకరం



OBM/9330 TL

సవరణ

18-7-72 విశాలాంధ్ర 5 పేజీలో 7, 8 కాలాల్లో ప్రకటించిన చిట్ టెండరు నోటీసు నెం. 8-82-72-73 లో ప్రథమ ధరావతు సొమ్ము క్రింద రు. 6 00 అని పొరపాటున వడినది. దానిని రు. 6,100 గా చదువుకొనగోరడం.

సూపరింటెండింగ్ ఇంజనీరు
పి. డబ్ల్యు. డి. ఆర్&బి
కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

10 సెం. మీ × 22 5 సెం. మీ. పైజు 200 గేజి బోరిడిన్ సంచులు ఇండియన్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ నెం. 2798/1964 ప్రకారం బ్యాగుకు పీ ప్రక్కనైన అడుగు భాగానికి 2 5 సెం. మీ. పైన 2 పరవరేపన్లు చేసి పైదుకొగాని లేక ప్లేటుకోగాని సీలు వేసినవి 6 లక్షలు బోరిడిన్ సంచులు సప్లయి చేయుటకు సీలువేసిన కొటేషన్ కోరబడుచున్నవి. అన్ని సంచులకు గేజి సమానంగా వుండాలి. విజయనగరానికి సప్లయి చేయాలి.

అభిలాషగల సప్లయిదారులు వారి రేట్లను పెయ్యికి మరియు కిలో బరువుకు రెంటికి కోట్ చేయాలి, 1000 సెంబర్లకు బరువు వివరాలనుకూడ వారి కొటేషన్‌లో తెలియచేయాలి స్పెసిఫికేషన్‌ల నమూనాలు, పైజును జతపరచిన కొటేషన్‌లు యీ క్రింది సంతకందారునికి 21-8-1972 నగాని ఆలోపునగాని చేరాలి సీలు వేసిన కొటేషన్‌లు యీ క్రింది సంతకందారునిచే గాని లేక వారిచే నియమింపబడిన వారిచేగాని 22-8-1972 ఉదయం 11 గంటలకు అప్పటికి హాజరైన అభిలాషగల టెండరుదార్ల సమక్షంలో తెరవబడును. కన్‌వర్‌షేషన్ అర్డర్లు తీసుకున్న తరువాత కన్‌సైన్‌మెంట్ మొత్తం ఒకే సారిగాని లేక 2 నుండి 3 సార్లుగా గాని 2 నెలల లోపల డెలివరీ చేయాలి. ఈ షరతులు పూర్తి చేయనిచో ఇండెంట్‌ను రద్దు చేయవచ్చును.

ఎట్టి కారణము తెలుపకనే ఏ ఒక్క కొటేషనునైనా లేదా అన్ని కొటేషన్‌లు, అతి తక్కువ కొటేషన్‌తో సహా నిరాకరించు అధికారము క్రింది సంతకందారునికి కలదు.

సప్లయికి సంబంధించిన ఇతర షరతులు, నిబంధనలు ఫరమ్ అర్డరు పెట్టు సమయములో తెలియచేయబడును.

(సం.) వి. జానకీరాంనాయుడు,
జిల్లా అటవీ అధికారి,
సాయిల్ కన్‌సర్‌వేషన్ డివిజన్,
విజయనగరం.

శ్రీ రాఘవరావు విడ్కోలు సభ

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూలై 23

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ విజయవాడ ఎడిషన్ న్యూస్ ఎడిటర్ శ్రీ జి వి. రాఘవరావు మద్రాసు ఇడిటోరియలు వెళుతున్న సందర్భంగా నేడిక్కడ వీడ్కోలు సభ జరిగింది.

శ్రీ జి. పూర్ణచంద్రరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ రాఘవరావు ప్రతిభను ప్రశంసిస్తూ శ్రీయుతులు రెంటాల గోపాలకృష్ణ, బంగారయ్య. కాట్రగడ్డ రాజగోపాలరావు, పొన్నం వీర రాఘవయ్య, పి. పుల్లయ్య, ఆర్. యస్. రాములు, త్రిపురనేని వెంకటేశ్వరరావు, పర్వతాల రావు ప్రభృతులు ప్రసంగించారు

అతిథేయ సంఘం తరపున శ్రీ బొమ్మారెడ్డి శ్రీ రాఘవరావుకు ఒక బహుమానాన్ని అంద జేశారు.

శ్రీ రాఘవరావు ఉచిత రీతిన సమాధానమిస్తూ తాము కోటంరాజు రాఘవరావు శిష్యుడనని తెలిపారు.

శ్రీ ఎ. పూర్ణచంద్రరావు స్వాగతం పలికారు. శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

రాజధాని హానోయ్‌పై 7 విమానాల కూల్చివేత

హానోయ్, జూలై 23

"ఈ ఉదయం మన ప్రజలూ, సాయుధదళాలూ మరో గొప్ప విజయం సాధించారు. అమెరికన్ దురాక్రమణదార్ల యస్-4 పాంటమ్, ఎ-37 డ్రాగన్‌ఫైలు రాజధానిపై నేరస్థ చర్యలను పాల్పడడానికి వచ్చినప్పుడు కూల్చివేశారు" అని హానోయ్ రేడియో నేడు సగర్వంగా ప్రకటించింది. మొత్తం నేడు 7 విమానాలను హానోయ్‌పై కూల్చివేశారు.

వరదలు సృష్టించడానికి బాహాటమైన పథకం

ఉత్తర వియత్నాంలో వరదలు సృష్టించి పొలాలను చంపడానికి అనకట్టలపైన, నీటి పారుదల యంత్రాలపైన అమెరికా దాడులుజరిగిస్తున్నదని సదైనా వార్తాసంస్థ (సిన్హువా) విలేకరి హానోయ్ నుండి వ్రాశారు.

అనకట్టలు, డామ్‌లను అమెరికన్ సామ్రాజ్యవాదులు పథకం ప్రకారం నాశనం చేస్తున్నారని ఆ విలేకరి తెలిపారు.

ధ్వంసమైపోయిన అనకట్టలూ జరుగుతున్న పొలాలపైకూడా అమెరికా విమానాలు ఉక్కు ముక్కలు బాణములు కురిపిస్తున్నాయి." అని వ్రాశారు.

20వేల పౌండ్ల బాంబులు

నేడు రాజధానిపై 20 అమెరికా విమానాలు 20 వేలపౌండ్ల బాంబులుకురిపించాయని ఎ. పి. వార్తా సంస్థ తెలిసింది. అమెరికా దాడిలో అనేకమంది పౌరులు మరణించారు. ఆర్థిక, సాంస్కృతిక కేంద్రాలు సర్వనాశనమయ్యాయి.

దక్షిణ వీత్నాం అటవీ సంపద నాశనానికి అమెరికా కుట్ర

వాషింగ్టన్, జూలై 23

దక్షిణ వియత్నాం అడవులలో దావానలం సృష్టించి అటవీసంపదనంతా నాశనం చేయడానికి 1965-67 మధ్య కాలంలో అమెరికా వివలయత్నాలుచేసిన మాట నిజమేనని రక్షణశాఖ నిన్నఇక్కడ అంగీకరించింది.

అయితే యీ పథకాన్ని రహస్యంగా రూపొందించలేదని పెంటగన్ ప్రతినిధి జెర్రీ ఫ్రీడీమ్ అన్నారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో జర్మనీ జపాన్‌లలో తాము సృష్టించిన "అగ్ని తుఫానులను" తిరిగి సృష్టించడానికి ఆ యత్నాలు ఉద్దేశించ బడలేదని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నాంలో అడవులను దగ్ధం చేయడానికి 3 సార్లు అమెరికా ప్రయత్నించింది. 1967 లో తుది ప్రయత్నం చేశారు. అయితే దట్టంగా ఉండే ఆ అటవీ ప్రాంతాలు ఎండా కాలంలోకూడా చమ్మగా ఉంటాయి, అందువల్ల అమెరికా ప్రయత్నం ఫలించలేదు.

దక్షిణ వియత్నాంలో దట్టమైన అరణ్యాలలో అగ్ని తుఫానులు సృష్టించడానికి అమెరికా చేసిన యత్నాలగురించి నిన్న న్యూయార్క్‌టైమ్స్, వైన్స్ పత్రికలు వెల్లడించాయి.

వర్షాలు

వాతావరణాన్ని మార్చేందుకు అదునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించే విధానాన్ని అమెరికా రూపొందించిందని ప్రభుత్వ ప్రతినిధి చార్లెస్ బ్రేవిన్న చెప్పారు. ఈ విధానం ఇండో చైనాకు కూడా వర్తిస్తుందన్నారు. అయితే ఉత్తర వియత్నాంపై వర్షాలు కురిపించడానికి అమెరికా పథకం వేసిందన్న వార్తలను గతంలో ఆయనే తిరస్కరించారు. ఇండో చైనాలోని ఇతరప్రాంతాల్లో ఈ పథకాలు అమలుచేసే ఉద్దేశ్యం ఉన్నదా అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చేందుకు నిరాకరించారు.

అరిపోతున్న దీపం ఆఖరిమంట

కోజికోడ్, జూలై 23

వియత్నాం ప్రజలకు సాయం అందకుండా నిరోధించడానికి బాంబుదాడులు రేపుల దిగ్బంధనం ద్వారా అమెరికా అధ్యక్షుడు నిక్సన్ చేసిన యత్నాలన్నీ పూర్తిగా భగ్నమయ్యాయని ఉత్తర వియత్నాం యువజన నాయకుడు ఫామ్ ఖాక్ లామ్ నేడిక్కడ చెప్పారు

"కొడిగడుతున్న దీపం ఆఖరి మంట అది" అని ఆయన అన్నారు.

తిరువనంతపురంలో జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక అంతర్జాతీయ యువజన విద్యార్థి సదస్సుకు ఆయన హాజరయిన అనంతరం యిక్కడికి వచ్చారు సోదర వ్యేనామ్ సోషలిస్టు దేశాల నుండి తమకు సాయం కొనసాగుతున్నదని ఫామ్ చెప్పారు.

దాదాపు 90 శాతం దక్షిణవియత్నాం ప్రాంతం విముక్తి అయిందన్నాడు మరి దక్షణ వియత్నాం మొత్తం ఎప్పుడు విముక్తి అవుతుందని ఒక విలేకరి అనహసంతో ప్రశ్నించగా "ఆ సమయం గురించి మాకు బెంగలేదు. కాని అంతిమ విజయం మాదే" అని ఫామ్ కృత నిశ్చయంతో చెప్పారు.

వియత్నాంను విముక్తి చేయడానికి తాము జరుపుతున్న కృషికి సాయం చేస్తున్న వారందరికీ ఆయన కృతజ్ఞత తెలిపారు.

శ్రీ ధార్ బాధ్యతల స్వీకారం

న్యూఢిల్లీ, జూలై 24

శ్రీ డి పి.ధార్ ఈర

ఇతరదేశాల్తో సహకారానికి సోవియట్ కృషి

ఫలిస్తున్నదని వాల్డీమ్ వెల్లడి

మాస్కో, జూలై 24

ఇతర దేశాలతో పరస్పర అవగాహనకు సహకారాన్ని విస్తరించడానికి సోవియట్ చేస్తున్న కృషి ఫలిస్తున్నదని వాల్డీమ్ అన్నారు.

ప్రపంచ మంతటు శాంతి, భద్రతలను బలోపేతం చేస్తున్న యత్నాలకు సోవియట్ కృషి ఎంతో దోహదం చేస్తున్నదన్నారు.

పశ్చిమ, తూర్పు జర్మనీలు బలాలలో చేరడాన్ని ఆయన ఉదహరించారు.

తిరిగి జూరింగ్ దౌత్యం

1967 భద్రతా సంఘం తీర్మానానికి అనుగుణంగా ఈజిప్టు - ఇజ్రాయిల్ మధ్య గున్నార్ జారింగ్ మధ్యవర్తిత్వం ఆగస్టు ఆరంభంలో మొదలవుతుందని ఆయన వెల్లడించారు.

ఈ మధ్యవర్తిత్వం విఫలమయితే తర్వాత చర్చలపై భద్రతాసంఘం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.

ఉత్తర ఐర్లండ్‌లో తీవ్ర పరిస్థితిపట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి తన అధికారం వినియోగించేందుకు సంసిద్ధత ప్రకటించారు.

సోవియట్‌లో పర్యటన సందర్భంగా ఆయన విదేశాంగ మంత్రి గ్రోమికో, ప్రధాని కొసిగిన్‌లతో చర్చించారు. సోవియట్ నాయకులతో చర్చలు ఎంతో విలువైనవి, ఉపయోగకరమైనవి అని ఆయన అన్నారు.

నిరాయుధీకరణ

నిరాయుధీకరణ గురించి ప్రవంచ మహాసభ జరపాలని సోవియట్ వారపత్రిక ఐ.రా.స తీర్మానం ఆమోదించడానికి చాలా ప్రాముఖ్యత ఉందన్నారు "యిది చాలా ముఖ్యమైన ప్రతిపాదన, దీనిని తీవ్రంగా పరిశీలించాల్సివుంది" అన్నారు

అంతర్జాతీయ ఉద్రిక్తతల సడలింపుకు అమెరికా సోవియట్ ఒప్పందం దోహదం చేసిందన్నారు. విభిన్న సామాజిక వ్యవస్థలు గల రెండు దేశాలు సన్నిహిత సహకార యుగంలోకి ప్రవేశించడమంటే సహకారం పట్ల వారి కాంక్ష ప్రస్ఫుటమవుతోంది. సోవియట్, పోలాండ్‌లతో పశ్చిమ జర్మనీ ఒప్పందాలలోకూడా ఇదే వ్యక్తమవుతున్నది అన్నారు.

యూరప్ భద్రతా మహాసభ ఏర్పాటు చేయడాన్ని ఆయన ఉదహరించారు.

శ్రీ వాజ్‌పాయ్ గాంధ్రాపయనం

న్యూఢిల్లీ, జూలై 23

1971 డిసెంబరు యుద్ధంలో రాజస్థాన్ ప్రాంతంలో భారత సైనికులు స్వాధీనం చేసుకున్న పాక్ ప్రాంతాలను తిరిగి పాక్‌కు అప్పగించడాన్ని "ప్రతిపాటించేందుకు"గాను జనసంఘ్ అధ్యక్షులు శ్రీ వాజ్‌పాయ్ నేడిక్కడ నుంచి గాంధ్రా పట్టణం బయలు దేరారు.

ఆ సందర్భంగా జనసంఘ్ కార్యకర్తలు యిక్కడ ఆయనకు వీడ్కోలు చెప్పారు.

పాక్ ప్రాంతానికి చెందిన గాంధ్రావట్టణం ప్రస్తుతం భారత్ స్వాధీనంలో వుంది.

"బోనస్ కమిటీ సిఫారసులను చట్టబద్ధం చేయాలి"

ఐ.ఎన్.టి.యు.సి. విజ్ఞప్తి

బొంబాయి, జూలై 23

బోనస్ సమీక్ష కమిటీ సిఫారసులను చట్టబద్ధం చేస్తూ ఆర్డినెన్సు జారీ చేయవలసింగా ఐ.ఎన్.టి.యు.సి కార్యవర్గ కమిటీ కేంద్రప్రభుత్వాన్ని కోరింది

ఆ మేరకు ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం నేడిక్కడ ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

కనీస బోనస్‌ను 4 శాతం నుంచి 8 1/3 శాతానికి పెంచాలని, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇదివరకే కూడా 8 1/3 శాతం బోనస్ వర్తించాలని డిమాండ్ చేశారు.

అర్థికంగా దెబ్బతిన్నమిల్లులను ప్రభుత్వం జాతీయం చేయాలని డిమాండ్ చేస్తూ ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం మరో తీర్మానాన్ని ఆమోదించింది.

భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

దేశంలోని ప్రతి ఉద్యోగికి జీవనభృతికి అవసరమైన వేతనం లభించేదాకా తాము బోనస్ ఆందోళన కొనసాగిస్తామని భారతీయ మజ్దూర్‌సంఘ్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి.వి. సేంగ్రీ (ఎం.పి.) నేడిక్కడ బహిరంగ సభలో ప్రకటించారు.

బోనస్ పోరాటాన్ని కొనసాగించేందుకు కేంద్ర కార్మిక సంఘాలు ఐక్యసంఘటనను రూపొందించుకోవాలని ఆయన సూచించారు.

దేశంలో కార్మిక చట్టాలను ప్రస్తావిస్తూ, ఎత్తివేసి దేశాలనుంచి అయను తెచ్చుకున్న "పారిశ్రామిక వివాద చట్టం"స్థానే "ఉద్యోగ సంబంధాల చట్టాన్ని ప్రవేశపెట్టాలని ఆయన సూచించారు.

"శాంతికొరకు ఆహారం" పేర యుద్ధ నిధులు

వైట్‌హౌస్ నివేదికలోని రహస్యాలు

వాషింగ్టన్ జూలై 23

శాంతి కొరకు ఆహారం, పేరిట దక్షిణ వియత్నాం యుద్ధ బడ్జెటును అమెరికా గత సంవత్సరం 78 మిలియన్ డాలర్లు (రు. 56 94 కోట్లు) సమకూర్చినట్లు వైట్ హౌస్ నివేదిక ఒకటి తెలియచేస్తున్నది

అమెరికా పార్లమెంటుకు సమర్పించిన "శాంతికొరకు ఆహారం" అనే నివేదికలో యీవిధంగా వున్నాయి. రూపకల్పన ఆమోదం తెలుపుతూ అధ్యక్షులు నిక్సన్ గత సంవత్సరం జూన్ 29 న సంతకం చేశారు.

అదే విధంగా కొరియాకు "శాంతికొరకు ఆహారం" అనే పథకం క్రింద 20 మిలియన్ల డాలర్లు, కాంబోడియాకు 7.4 మిలియన్ల డాలర్లు ముట్టాయి.

యుద్ధ బడ్జెటు క్రింద ఇండోచైనా ప్రాంతంలో కీలుబొమ్మ ప్రభుత్వాలకు అపారంగా నిధులు సమకూర్చడమే కాకుండా ఆహారం పేర అందజేస్తున్న సహాయం కూడా యుద్ధ బడ్జెటులోనే చేర్చివుచున్నది.

"శాంతికొరకు ఆహారం" అనే పథకం 1954 లో రూపొందించబడింది. అప్పటి నుండి యీ పద్ధతిక్రిందనే ఇండోచైనా యుద్ధానికి 1700 మిలియన్ల డాలర్లు ఖర్చు చేయబడ్డాయి

గొట్టం పాంట్లు ఆందోళన

బొంబాయి, జూలై 24

ఉత్తర బొంబాయిలోని సోమాయ కాలేజి అధికారులు గొట్టం పాంట్లు, మినీస్కర్టులపై నిషేధం విధించినందుకు నిరసనగా, ఆ కాలేజీకి చెందిన 3 వేల మంది విద్యార్థులు సమ్మె కొనసాగిస్తున్నారు.

గొట్టం పాంట్లపై నిషేధాన్ని తొలగించకపోతే, రేపటినుంచి నిరవధిక నిరసనం ప్రారంభిస్తామని విద్యార్థి కార్యాచరణ కమిటీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు.

ఇలా ఉండగా, వస్త్రధారణపై ఆంక్షలు విధించడం విద్యార్థుల వ్యక్తిగత స్వేచ్ఛను అరికట్టడమే అవుతుందని, ఈ విషయమై బొంబాయి యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ బొంబాయి యూనివర్శిటీ టీచర్ల సంఘం నేడొక ప్రకటన చేసింది.

విజయవాడ-బందరు మధ్య రైళ్ళ వేగం

శ్రీ శ్రీనివాసన్ వివరణ

బందరు, జూలై 23

బందరు-విజయవాడల మధ్య గల రైలే మార్గాన్ని పటిష్టంచేయనిచో, ఈ మార్గంలో రైళ్ళ వేగాన్ని పెంచటం సాధ్యంకాదని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ టి.వి. శ్రీనివాసన్ నేడిక్కడ తెలియజేశారు.

రైలు మార్గాన్ని పటిష్టం చేసే కార్యక్రమాన్ని త్వరలో చేపట్టటం జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రయాణీకుల సౌకర్యార్థం స్థానిక రైల్వే స్టేషనును మునివేర్ ట్రావెలర్స్ బంగాళా సమీపానికి మార్చాలన్న విషయాన్ని ప్రస్తావిస్తూ, ట్రావెలర్స్‌బంగాళాదగ్గర మరో స్టేషన్‌ను ఏర్పాటుచేయటానికి సహాయం పడగలనని ఆయన అన్నారు.

దేశద్రోహులకు బషానీ

ముద్దతు : స్టూడెంట్ లీగ్ సదస్సులో తోఫీల్ విమర్శ

ఢాకా, జూలై 23

బంగ్లాదేశ్ విముక్తి పోరాటం సమయంలో పాక్ సైనికులతో చేతులుకలిపిన రజాకార్లకు, అల్‌బదర్స్ తదితర దేశద్రోహులకు నేషనల్ అవామీ పార్టీ నాయకులు మౌలానాభషానీ మద్దతు యిస్తున్నారని స్టూడెంటు లీగ్ వార్షిక సమావేశంలో విన్న ప్రసంగిస్తూ తోఫీల్‌అహ్మద్ అన్నారు.

బంగ్లాదేశ్ ప్రధాని ముజిబ్‌కు తోఫీల్ అహ్మద్ రాజకీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు.

మౌలానా అనుసరిస్తున్న భారత్ వ్యతిరేక వైఖరిని వివరిస్తూ, యిటీవల ఆయన ఢిల్లీనుండి తిరిగి రాగానే ప్రధాని శ్రీమతి గాంధీని, భారత ప్రభుత్వాన్ని పరప విధాలా పొగడటం ప్రారంభించారని, కొద్దిరోజుల తరువాత ఆయన అమెరికా, చైనా ఏజెంట్లతో సంబంధాలు పెట్టుకొని భారతప్రభుత్వంపై నిందాప్రచారం మొదలు పెట్టారని, భారత బంగ్లాదేశ్‌ల స్నేహాన్ని విచ్ఛిన్నంచేసి, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని హరించడానికి చైనా,అమెరికాలు తలపెట్టిన పథకం ఇదని ఆయన అన్నారు.

మౌలానా సంపాదకత్వంలో వెలువడుతున్న "నిజం" అనే వారపత్రిక అబద్ధాలను ప్రచారం చేస్తున్నదని, విచ్ఛిన్నకర పద్ధతులను ప్రోత్సహించే మౌలానా పత్రికను ఎదుర్కోవాలని ఆయన అన్నారు.

మావోయిజం ప్రచారం

ముజిబుర్ రహమాన్, పాక్ జైలులో వున్నపుడు మావోయిజం అంతిమ లక్ష్యంతో ఎ.ఎస్.ఎం రబ్ నాయకత్వాగల స్టూడెంట్‌లీగ్ ముజిబ్‌ను పొగడటం ప్రారంభించింది. ముజిబ్ పాక్ జైలునుండి తిరిగినాగానే ఈ విద్యార్థివర్గం భ్రమలు బద్దలైనాయి వారు తమ నిజస్వరూపం బయటపెట్టక తప్పనిది. అందువల్లనే వారు స్టూడెంటు లీగ్‌నుండి బయటికి నెట్టివేయబడ్డారని ఆయనఅన్నారు

స్టూడెంట్ లీగ్ గ్రూపుల మధ్య ఘర్షణలు

బంగ్లాదేశ్ స్టూడెంట్‌లీగ్‌లోని రెండువర్గాల మధ్యనేడు జరిగిన ఘర్షణలో కనీసం 200 మంది గాయపడ్డారు. అందులో ఆరుగురి పరిస్థితి విషమంగావుంది.

లవామీలీగ్‌కుచెందిన ఈ స్టూడెంట్‌లీగ్ సమావేశం ముగింపు సందర్భంగా చీలిక ఏర్పడి రెండుగా చీలింది. ఈ సందర్భంగా ఈ ఘర్షణలు జరిగాయి

పోటీ యూనియన్ ఏర్పాటు చేసిన నాయకులు ఎ.ఎస్.ఎం. అబుదురీరబ్, కుమారి ముంతాజ్ బేగంలు బాగా గాయపడ్డారు.

పాక్ రాజ్యాంగంలోని ప్రధానాంశాలు

న్యూఢిల్లీ, జూలై 24

ప్రజలచే ఎన్నుకొనబడే అధ్యక్షులు, ఎగువసభ, దిగువసభ, మంత్రులుగా దిగువ సభ సభ్యులు. ఇవి పాక్ రాజ్యాంగంలోని ప్రధానాంశాలుగా వుంటాయని. నిన్నలాహోర్‌లోని బార్ అసోషియేషన్‌లో పాక్ న్యాయ శాఖ మంత్రి ఎం. ఎ, కాసురి ప్రసంగించినట్లు పాక్ రేడియో తెలిపింది.

జాతీయ అసెంబ్లీకి చెందిన రాజ్యాంగ రూపకల్పన కమిటీ ఈ విషయంలో ఇంకా తుదినిర్ణయం చేయలేదనీ, సర్వత్రా వినవస్తున్న అభిప్రాయాలను ఆధారంగా చేసుకొని ఈ విధంగా అంటున్నానని ఆయన అన్నారు.

రాజ్యాంగాన్ని విచ్ఛిన్నంచేసే ఎటువంటి చర్యఅయినా పెద్దద్రోహచర్యగా పరిగణింపబడుతుంది. అందుకు మరణశిక్ష విధించబడుతుందని ఆయన వెల్లడించారు.

ఈ నిబంధనఅన్ని దుందుడుకు శక్తుల చర్యలను నిరోధిస్తుందని ఆయన అన్నారు.

రాజ్యాంగం కింద్ర స్వేచ్ఛగా పని చేస్తున్నామనేభావనన్యాయమూర్తులకు కలిగే విధంగా న్యాయ శాఖకు స్వేచ్ఛ వుండాలనే అభిప్రాయంతో ప్రభుత్వం వుందని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు శాసన సభ్యులు బాలకృష్ణన్ ఆస్పత్రికి తరలింపు

నిరాహారదీక్ష కొనసాగింపు

క్విలన్, జూలై 23

తోట కార్మికుల డిమాండ్లను బలపరుస్తూ ఈనెల 18 వ తేదీనుండి కొడుమన్‌తోటల కార్పొరేషన్ ఎదుట నిరాహారదీక్షచేస్తున్న కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ టి దాంక్రిష్ణన్‌ను గత రాత్రి పోలీసులు ఆదూర్ ఆస్పత్రిలో చేర్చారు.

కార్మికుల నియామకానికి సంబంధించి కార్పొరేషన్ అనుసరిస్తున్న విధానానికి నిరసనగా తోటలకార్మికులు గత జూన్ 12వ తేదీ నుండి సమ్మెచేస్తున్నారు.

శ్రీ దాంకృష్ణన్ స్థానంలో, కమ్యూనిస్టు శాసన సభ్యులు, మాజీ మంత్రి శ్రీ పి. కె రాఘవన్ నేటి నుండి నిరాహారదీక్ష ప్రారంభించారు,

ఆంధ్రయూనివర్శిటీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జూలై 23

1972 మేజూన్‌లో ఆంధ్ర యూనివర్శిటీవారు నిర్వహించిన వివిధ పరీక్షలలో కృతార్థులైన వారి నంబర్లు దిగువనీయబడినవి.

యం. యస్ సి. డిగ్రీ పరీక్ష

బ్రాంచి I ఫిజిక్స్ ఫైనల్

ప్రథమశ్రేణి 21 22 23 24 25 27 28 29 30 31 32 361 62 63 64 65 66 67 68 69 70 71 73 74 75 77 78 79 80 82 83 85 86 87 88 89 92

ద్వితీయశ్రేణి : 33 360 76 81 84 91

ఈ క్రింది నెంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

346 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59

యం. ఎ. డిగ్రీ పరీక్ష

బ్రాంచి XI హిందీ లాంగ్వేజి మరియు లిటరేచర్ ఫైనల్.

ప్రథమశ్రేణి. 2744 45 48 49 50 51 53 54 56 57 58 59 60 61 62 70.

ద్వితీయశ్రేణి : 1161 62 66 67 68 2746 52 53 64 65 66 68 69 71 టు 80 83

తృతీయశ్రేణి: 1163 64 65 2763 82 84

2747 2781 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

యం. యస్ సి. డిగ్రీ పరీక్ష

బ్రాంచి II కెమిస్ట్రీ ఫైనల్

ప్రథమశ్రేణి- 55 టు 64 458 టు 70 71 72 73 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 500.

ద్వితీయశ్రేణి-లేదు.

52 53 54 455 57 74 యీ నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

బి. ఇ. I (ఐ. యస్. టి.) పరీక్ష

మొత్తం పరీక్ష : లేదు.

థియరీ

ఇంగ్లీషు 1 : 28

మేథమేటిక్స్ I: 7 28 37.

మేథమేటిక్స్ II: 5-బి 13 13-ఎ 15 17 20-ఎ 21 22 23 25 28 35 38 39 40 45.

ఫిజిక్స్ I: 5 5-ఎ 24 31 36 39 43 49.

కెమిస్ట్రీ I: 17-బి 19 21 22 22-ఎ 32 39 47 50.

డామెట్రికల్ డ్రాయింగ్: 4-ఎ 17-ఎ 28 29 37.

ఇంజనీరింగ్ మెటీరియల్స్ అండ్‌బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్: 4-ఎ 8 17-ఎ 19 37 41.

ప్రాక్టికల్స్

ఫిజిక్స్-I: 4-ఎ 15 20 28

కెమిస్ట్రీ-I: 4-ఎ 25-బి 28.

వర్క్‌షాపు ప్రాక్టీస్-I. 4-ఎ 28.

6 9 12 16 34 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును

యం. ఎ. డిగ్రీ పరీక్ష

బ్రాంచి IX శాంస్క్రిట్ లాంగ్వేజి మరియు లిటరేచర్ ఫైనల్

ప్రథమ శ్రేణి: 2419 2421 2422.

ద్వితీయ శ్రేణి: లేదు.

తృతీయ శ్రేణి: లేదు.

2416 2418 నంబర్ల ఫలితాలు తర్వాత ప్రకటించబడును.

కేంద్రమంత్రితో ఒరిస్సాముఖ్యమంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జూలై 23

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి, రెవిన్యూ మంత్రి శ్రీ బ్రిజ్‌మోహన్ మహంతి నేడిక్కడ కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుతో చర్చలు జరిపారు.

దెంకనాల్ జిల్లాలో బ్రాహ్మణి నదిపై ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన నివేదికను గూర్చి వారు చర్చించారు.

ఆ నివేదికను కేంద్రం తొందరగా ఆమోదించేటట్లు చూడవలసినదిగా ఒరిస్సా మంత్రులు కేంద్రమంత్రిని కోరారు.

షరతులతో కూడిన సామ్రాజ్యవాద దేశాల సాయం

తిరువనంతపురం సదస్సు ఖండన

న్యూఢిల్లీ, జూలై 23

వర్ధమాన దేశాలకు సామ్రాజ్యవాద శక్తులు అందజేస్తున్న సహాయానికిగల షరతులను గతవారం తిరువనంతపురంలో జరిగిన అంతర్జాతీయ సెమినార్ తీవ్రంగా విమర్శించింది.

"వర్ధమానదేశాలకుసామ్రాజ్యవాదశక్తులు అందజేస్తున్న సహాయం. దాని ఆర్థిక రాజకీయప్రభావాలు, రాజకీయ పరిణామాలు" అన్న అంశంపై ఈ సెమినార్ వారంరోజులపాటు జరిగింది.

వర్ధమానదేశాల ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక రంగాలలో పొరబడటానికి సామ్రాజ్యవాదదేశాలు తాము యిచ్చే సహాయాన్ని వినియోగించుచున్నాయని సెమినార్ ముగిసిన అనంతరం విడుదలచేసిన ప్రకటనలో విమర్శించింది.

42 దేశాలనుంచి 75 మంది ప్రతినిధులు సెమినార్‌కు హాజరయ్యారు.

వియత్నాంపై అమెరికా బాంబుదాడికి ఖండన

ఉత్తరవియత్నాంలో అమెరికా బాంబుదాడులను సెమినార్ తీవ్రంగా ఖండించింది. ఉత్తరవియత్నాం ప్రజలు, దక్షిణవియత్నాం తాత్కాలికవిప్లవ ప్రభుత్వాలను సంఘీభావాన్ని ప్రకటించింది. హనోయిపై బిల్లింగ్ ఆస్పత్రి నిర్మాణానికి తగు విధంగా సహకరించాలని నిర్ణయించింది.

కాశ్మీర్ సమస్య మరింత సంక్లిష్టమైందట

చరణ్‌సింగ్ వితండవాదం

లక్నో, జూలై 23

సిమ్లా ఒప్పందంలో, వివాద పరిష్కారానికి ద్వైపాక్షిక చర్చల సూత్రాన్ని ఆమోదించడం వల్ల కాశ్మీర్ సమస్య మరింత సంక్లిష్టమైందని బి.కె.డి చైర్మన్ శ్రీ చరణ్‌సింగ్ నేడిక్కడ అన్నారు.

"తాష్కెంట్ ఒప్పందం కంటే సిమ్లా ఒప్పందం మరింత అధ్వాన్నంగా"వున్నదని కూడా ఆయన ఆరోపించారు.

"సిమ్లా ఒప్పందంపై" జరిగినసదస్సులో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా ఆరోపించారు.

తర్వాత జనసంఘ్ కార్యదర్శి శ్రీ కె.పి మాధవ్ మాట్లాడుతూ సిమ్లా ఒప్పందం పరాజయంకే లాభదాయకంగా వున్నదని అన్నారు.

సిమ్లా ఒప్పందానికి వ్యతిరేకంగా ఈనెల 31 న ఢిల్లీలో తమ పార్టీ ప్రదర్శన జరుపుతుందని పోషర్టీ నాయకుడు శ్రీ రాజ్ నారాయణ్ అన్నారు

ఇక నేను మాట్లాడను!

పోట్లాడాలంటే మా వారితో ఈ ముద్ద బాలా ఇబ్బందిగా వుంది పిన్ని మాటకు ముందు "ఇక నే మాట్లాడను" అంటున్నారు! అదా సంగతి దత్తపుత్రుడు సినిమా చూడమ్మాయి నీకు అర్థమవుతుంది!

నాగిరెడ్డి చక్రపాణి లక్ష్మీకాంబైన్స్ లక్ష్మీ కళాత్మక పిక్చర్స్ రిలీజ్

తెలుగులో సోవియట్ బుక్స్

			పేజీలు	రు. పై.
	వేర్వేరు చక్రాలు	మతియేవ్	20	0-50
	వర్షంలో నక్షత్రాలు	నికోలాయ్ నాసోవ్	106	2-00
	చిన్నారి కోడిపుంజు బంగారు మేకిగొను	టోల్‌స్టోయ్	24	0-60
4	కొమ్ముల గొర్రెపిల్ల	సుకూర్‌బేక్ బెయ్‌సెనాలియేవ్	24	0-80
5.	అన్నిటికంటె బలమైన దెవరు?	పలేరియ్‌సూస్లోవ్	24	0-80
6	మొసలి కాజేసిన సూర్యుడు	కొర్నెయ్‌చుకోవస్కి	24	0-50
7.	ఉన్నారు ఇలాంటి అబ్బాయిలు	అగ్నియాబర్టో	16	0-50
8.	కథలు	గోర్కీ	162	2-40
9.	జమీల్యా	ఐత్ మాతోవ్	100	0-40
10.	తొలి ఉపాధ్యాయుడు	"	104	0-70
11.	హాసీకేర్ పెదతాతా తాయం పెదతాతా	కాత్యానా మావ్రినా	24	1-00
12.	నిత్యజీవితంలో లౌకిక శాస్త్రం II	యూరీ పెరెల్మాన్	294	3-70
13.	ప్రాచ్య ప్రపంచంలో జాతీయ విమోచనోద్యమం	వి. ఐ. లెనిన్	365	1-40
14.	కార్మికవర్గం అంతర్జాతీయత	"	410	2-50
15.	నీలం నోట్‌బుక్	ఇ. కజకెవిచ్	185	2-50
16	అతివాద బాల్యావస్థలూ - పెటిబూర్జువా మనస్తత్వమూ	వి. ఐ. లెనిన్	44	0-60
17.	మార్క్సిస్టు రాజకీయ ఆర్థిక శాస్త్ర మూలసూత్రాలు	లియోంటివ్	136	4-00
18.	సోవియట్ విద్యాలయాలు - బోధనా సమస్యలు	మకరెంకో	228	3-00
19.	మనం చూడని ప్రపంచం	శెవెనొద్కోవ్	208	4-40
20.	ప్రేమ జ్యోతి	చెకోవ్‌స్కి	393	4-00
21.	ఆధునిక చరిత్ర	ఎ. వి. ఎఫిమోవ్	603	9-00
22.	తత్వశాస్త్ర సంక్షిప్త చరిత్ర	క్లియుకిన్	100	1-70
23	మార్క్సిస్టు తత్వశాస్త్రము	వి. ఆపనాసియేవ్	615	5-00
24.	వచ్చాయి మంచి రోజులు	ఎమ్. సెల్‌మాక్	230	3-00

విశాలాంధ్రపబ్లిషింగ్ హౌస్

ఏలూరు రోడ్డు - విజయవాడ-2.

విశాలాంధ్ర బుక్ హౌస్

సుల్తాన్ బజార్ - హైద్రాబాద్

ADMARK

వరంగల్లులో గెస్టుహౌస్

హైద్రాబాద్, జూలై 23

ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్లులో రు 5 లక్షల వ్యయంతో టూరిస్టు గెస్ట్ హౌస్‌ను నిర్మించాలని కేంద్ర పర్యాటక యాత్రాశాఖ ఎంకరించింది.

రాష్ట్ర పర్యాటక యాత్రా శాఖ మంత్రి శ్రీ దేవానందరావు, గెస్టుహౌస్‌ను నిర్మించదలచిన స్థలాన్ని నిన్న సందర్శించారు మొత్తం వ్యయాన్ని కేంద్రమే భరించగలదని ఆయన అన్నారు



ఎంత డబ్బు కూడబెట్టినా మనవెంట
పూచిక పుల్లయినా రాదు
ఈ నగ్నసత్యం తెలియక వెర్రి
వ్యామోహంతో డబ్బు డబ్బని
చివరిదాకా తాపత్రయ పడతారు!
పెద్దమనిషిగా చెలామణి అవుతున్న
నయవంచితుడు శశిభూషణం
చెవుతున్న సుభాషితాలు...

జైశంకర్ అండ్ కంపెనీ వారి
కోడలుపిల్ల
దర్శకత్వం ఎమ్ మల్లికార్జునరావు
నిర్మాత నారాయణస్వామి శెట్టియార్
సోల్ డిస్ట్రిబ్యూటర్స్ : లక్ష్మీకంబైన్స్ లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

కనీవినీ ఎరుగని మేటివర్ణ చిత్రం!

ఆత్మీయతను చంపుకుని
అహంభావాన్ని పెంచుకున్నావు!
ఆడదాని వన్న మాట
మరచి పోయావు!

కృష్ణ విజయలక్ష్మి జయప్రద విష్ణు
పండంటి కాపురం
దర్శకత్వం పి లక్ష్మీదీపక్
జి హనుమంతరావు
పూర్ణా రిలీజ్
NAVARANG

మీకు నేను కావాలో, ఆమగం కావాలో, తేల్చుకోండి
అని ఇల్లాలంటే
భర్త ఏం చెయ్యాలి?



జూలై 28 మ్యాట్నీతో ప్రారంభం

మహేజా పిక్చర్స్ సమర్పించు వెదర్ పిక్చర్స్
ప్రాణస్నేహితులు
ఉజ్జ్వల్ కలర్
దర్శకత్వం ఎమ్ ఏ తిరుముగం సంగీతం కె విశ్వనాథన్, పామర్తి
అన్నపూర్ణ ANNAPURNA



Filmyug

జూలై 28 విడుదల!

విజయవాడ: మేనక [A-C]
వైజాగ్: మధురమ [DE-LUXE]
కాకినాడ: కల్పన
గుంటూరు: శ్రీవిజయలక్ష్మి

అంతులేని అంతులేని ప్రేమ

టెక్నిమ్యాక్ కలర్
రిషీ, రాకేష్ రోషన్, ప్రాణ్ నటించిన
రొమాంటిక్ మ్యూజికల్ హిట్!!

నిర్మాత జె. భీంపుకాశ్
దర్శకత్వం రఘునాథ్ ఝల్ఖాని
సంగీతం శంకర్ జైకిషన్
అందరు వెరైటీ లిమిటెడ్

విశాలాంధ్ర విజ్ఞానసమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రామచారి, ముద్రణ: స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్ విజయవాడ-4 R. No. 1138/57